జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :361 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 21 సెప్టెంబర్ 2025



జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా ప్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్న విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....


మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

చెత్తపన్ను తొలగించమే కాదు..

రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా

మాచర్లలో స్వచ్ఛాంధ్ర

కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు.

2వ

# తిరుమల శ్రీవారికే శఠగోపం



రూ.100 కోట్ల పరకా'మనీ' దొంగ వెనుక వైకాపా నేతలు

స్వామివారి పరకామణి దోపిడీ

ఎక్స్ వేదికగా వైకాపా నేతలపై లోకేశ్ విమర్శలు

2వ

# 4 గ్రేడ్లుగా పంచాయతీల విభజన

కొత్త విధానంలో ప్రతి పంచాయతీకి కార్యదర్శి

గ్రామాల్లో పట్టణ స్థాయి సదుపాయాలు

సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



అమరావతి: రాష్ట్రంలోని పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా విభజించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కొత్త విధానంతో ప్రతి పంచాయతీకి కార్యదర్శి స్థాయి అధికారి నుంచి ప్రతి స్థాయిలోనూ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రస్తుత క్లస్టర్ విధానంలో రెండు, మూడు గ్రామ పంచాయతీల బాధ్యతలు ఒక కార్యదర్శి నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. ప్రతి పంచాయతీకీ గ్రేడ్ల వారీగా కార్యదర్శులుండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. శాసనసభలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో పంచాయతీల్లో అమలు చేస్తున్న విధానాలు, అందులో లోపాలు, చేయాల్సిన మార్పులపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సాధారణ పరిపాలన, ఆర్థిక, న్యాయ శాఖల ఉన్నతాధికారులు శుక్రవారం ప్రజంటేషన్ ఇచ్చిన సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. 'ప్రస్తుత లోపభూయిష్టమైన పరిపాలన వ్యవస్థలు పంచాయతీల ప్రగతికి అవరోధాలుగా మారాయి. 48 ఏళ్ల క్రితం ఉన్న సిబ్బంది నమూనాయే ఇప్పటికీ అమల్లో ఉంది. గతంలో అమలు చేసిన క్లస్టర్ విధానంలోనూ ఇబ్బందులున్నాయి. పంచాయతీల గ్రేడ్ల నిర్ణయానికి గతంలో ఆదాయాన్ని ప్రాతిపదికగా చేసుకున్నారు. ప్రస్తుతం జనాభా, మండల కేంద్రం, గిరిజన, గిరిజనేతర ప్రాంతం, ఆదాయం అనే అంశాలను విశ్లేషించుకుని నాలుగు గ్రేడ్లుగా విభజించనున్నాం'

'పంచాయతీల్లో పట్టణ స్థాయి సౌకర్యాల కల్పనే లక్ష్యంగా వ్యవస్థలో మార్పులు చేస్తున్నాం. పంచాయతీ కార్యాలయాల్లోనూ పౌర సేవలు సత్వరం అందేలా పునర్ వ్యవస్థీకరిస్తున్నాం. గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది' అని పవన్ కల్యాణ్ వివరించారు.

# భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు

ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు

వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే

నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు

ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్



2వ

# ముగిసిన మిథున్ రెడ్డి సిట్ విచారణ



విజయవాడ: మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి రెండో రోజు సిట్ విచారణ ముగిసింది. విజయవాడ సిట్ కార్యాలయంలో అధికారులు ఆయన్ను 4 గంటల పాటు- ప్రశ్నించారు. విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచి.. అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. ఈ కేసులో ఏ4గా మిథున్‌రెడ్డి ఉన్నారు. కుంభకోణంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు- సిట్ గుర్తించిన విషయం తెలిసిందే. తొలిరోజు శుక్రవారం సైతం మిథున్‌రెడ్డిని 4 గంటలపాటు- విచారించారు. 50కి పైగా ప్రశ్నలు సంధించినట్లు- సమాచారం. ఆయన ఏ ఒక్కదానికీ సరైన సమాధానాలు చెప్పలేదని తెలిసింది. మిథున్‌రెడ్డి కుటు-ంబీకులకు చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాల్లోకి మద్యం ముడుపుల సొమ్ము రూ.5కోట్లు జమ కావడంపై ప్రధానంగా ప్రశ్నించినట్లు- సమాచారం.



2వ

రహదారి భద్రత పేరిట ప్రజలపైభారమా

వాహనాలు కొంటే పన్ను వేయడమా

రేవంత్సర్కార్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

అదే మనకు అతిపెద్ద శత్రువు

విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం

ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

**మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు.**

'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు.



గాంధీనగర్: హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో

మిగతా 2లో



2వ

ఓట్ల చోరీకి.. బోగస్ ఓట్లకు తేడా తెలియదు

శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య

రాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు

రేవంత్‌కు కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని ఎద్దేవా

ఉదయం

## రహదారి భద్రత పేరిట ప్రజలపైభారమా



హైదరాబాద్: పెరిగిపోతున్న ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలిస్తే వాటిని అమలు చేయాల్సింది పోయి, వాహన కొనుగోలుదారులపై భారం మోపడం దారుణమని కెటిఆర్ మండిపడ్డారు. ఇది ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి రోడ్ సేఫ్టీకి నిధులు కేటాయించి భద్రతా ప్రమాణాలను పెంచకుండా ఇలా అమాయక ప్రజలపై భారం మోపడం అత్యంత
దారుణం అని కేటీ-ఆర్ మండిపడ్డారు. హైడ్రా వంటి దిక్కుమాలిన విధానాలతో ప్రభుత్వ ఆదాయాలకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటు-ను పూడ్చలేక సామాన్య ప్రజలపై విరుచుకుపడటం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి భద్రతా సెస్ పేరిట ఒక్కో కొత్త వాహనం కొనుగోలుపై ఏకంగా రెండు నుంచి పదివేల వరకూ అదనపు భారం వేయడం పేద, మధ్యతరగతికి చెందిన ప్రజానీకాన్ని దగా చేయడమే అని నిప్పులు చెరిగారు. రెండేళ్లు కావస్తున్నా ఇవ్వాల్సిన గ్యారెంటీ-లను గాలికొదిలేసి, చివరికి ప్రజల నుంచే ముక్కుపిండి రూ.270 కోట్లు- వసూలు చేసే కుట్రచేస్తే కాంగ్రెస్ సర్కారును ప్రజలు క్షమించరు. పైసా పైసా కూడబెట్టు-కుని, అప్పు చేసి మరీ వాహనం కొనుగోలు చేసే వారి జేబులు కొట్టే ఇలాంటి పన్నాగాలకు కాంగ్రెస్ సర్కారు ఇకనైనా స్వస్తి పలకాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

### ఓట్ల చోరీకి..బోగస్ ఓట్లకు తేడా తెలియదు



హైదరాబాద్: రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై రామ చందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామ చందర్ రావు మాట్లాడుతూ.. శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు- మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు- వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. 'సిబిఐ మీద మాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ
ముందుంది. కఉ÷ూఆ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?' అని ప్రశ్నించారు. 'టె-ర్రరిజం, లెఫ్ట్ -టె-ర్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్ట్‌లతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగింది. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చింది. మావోయిస్ట్‌లతో చర్చలు జరపాలా వద్దా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేశారు.

### తిరుమల శ్రీవారికే శఠగోపం



అమరావతి: వైకాపా గజదొంగలు శ్రీవారి సొత్తూ దోచుకున్నారు. వందకోట్ల పరకా'మనీ' దొంగ వెనుక ఆ పార్టీ నేతలు ఉన్నారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. శ్రీవారిని కూడా దోపిడీ చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ మేరకు వీడియోను 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ మార్చారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు- జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్.. చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదల్లేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. రూ.కోట్ల విలువైన సొత్తు కొల్లగొట్టారు. ఆ డబ్బులు రియల్ ఎస్టేట్‌లో పెట్టు-బడులు పెట్టారు. తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు రూ.వందల కోట్లు- రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు తితిదే ఛైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతడి మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి యత్నించారు. అధికార అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూను కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం
దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్లొద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దని.. నాడు చంద్రబాబు బతిమాలి చెప్పినా జగన్ వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామి. ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా.. ఏం జరుగుతుందో తెలిసికూడా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడిలో హుండీని దోచేసిన పాపాలతో జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. నిందితులే వైకాపా పాపాల చిట్టా విప్పబోతున్నారని లోకేశ్ పేర్కొన్నారు.

# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు



బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు




పల్నాడు:రౌడీయిజం చేసినా.. విధ్వంసం చేసినా.. చూస్తూ ఊరుకోను అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో అందరూ సంతోషంగా ఉన్నారని, ఇది శాశ్వతం కావాలని అన్నారు. మాచర్లలో చాలా మంది అరాచకాలు చేశారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్లలో సిఎం మీడియాతో మాట్లాడుతూ..మీ పరిసరాల్లోని చెత్తనే కాదు.. రాజకీయ చెత్తనూ తొలగించాలని, జిఎస్టి తగ్గింపుతో ముందే దసరా, దీపావళి వచ్చాయని తెలియజేశారు. నిత్యావసర ధరలు అందుబాటులోకి వచ్చాయని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. చెత్త పన్ను తొలగించడంతోపాటు- చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారు. ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు. ఆరోగ్య బీమాకు సాంకేతిక సాయం చేసేందుకు బిల్ గేట్స్ ముందుకొచ్చారని, 2047 కల్లా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా మాచర్లకు తాగునీటి సమస్య ఉందని అన్నారు. కేంద్రంతో మాట్లాడి చిల్లీ బోర్డు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం బాగా తగ్గాలని అధికారులకు సూచించారు. యూరియా వల్ల వ్యాధులు పెరుగుతాయని.. పంజాబ్ పరిస్థితి చూశామని, మాచర్లకు వందపడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నానని వెల్లడించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఇప్పుడు మాచర్లకు ఎవరైనా స్వేచ్ఛగా వచ్చే పరిస్థితి కల్పించామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ. వేలు ఇస్తున్నామని అన్నారు.మీ ఇళ్ల వద్దకు వాహనాలు పంపిస్తామని..పాత వస్తువులు ఇవ్వండని, విశాఖ, గుంటూరులో వేస్ట్ టు-ఎనర్జీ ప్లాంట్లు- ఉన్నాయని అన్నారు. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో
ఎ÷-లాంట్లు- నిర్మిస్తామని, సంజీవని ప్రాజెక్టు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, పేదవారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ వైద్యసేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని అన్నారు. మాచర్లను మోడల్ మున్సిపాలిటీ-గా మారుస్తామని, పశువులకు హాస్టళ్లు నిర్మిస్తామని.. అన్నింటిని అక్కడికే తరలిస్తామని చెప్పారు. పశువులకు షెడ్లు కట్టిస్తామని.. గడ్డి అక్కడికే పంపిస్తామని, పల్నాడు జిల్లాలో పేదరికం తగ్గేందుకు ప్రత్యేక నిధులు ఇస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో మాచర్లలో ప్రజాస్వామ్యం లేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మాచర్లలో చాలా అరాచకాలు జరిగాయని.. అన్నీ చూశామని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో మాచర్లలో స్వాతంత్య్రం వచ్చిందన్న ఆనందం ప్రజల్లో ఉందని తెలిపారు. గతంలో ఆత్మకూరు రాకుండా తనను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలకు వస్తే దాడులు చేశారని గుర్తుచేశారు. పల్నాడు వైసీపీ నేతలను ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ చంద్రబాబు హెచ్చరించారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలపై వైసీపీ నేతలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదామని పిలుపునిచ్చారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తున్నామని ప్రకటించారు. కొందరు మాటలు మాత్రమే చెబుతారని.. తాము చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఆదాయం పెరగాలనేదే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చెత్త నుంచి పెద్దఎత్తున సంపద సృష్టించే అవకాశం ఉందని.. త్వరలోనే రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేస్తామని వివరించారు. జూన్ 26వ తేదీకి ఏపీ మొత్తం ఎ÷-లాస్టిక్ రహితంగా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయు లకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుంది. అమెరికాలో
హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు- తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్-1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లింపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు.ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు- విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు



నిజామాబాద్: మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారసత్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం,నీరు,గాలి, నిప్పు, భూమిలనుపంచభూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉంది. ప్రకృతి ఆరాధన అన్నది భారతీయ సంస్కృతితో పెనవేసుకుని ఉంది. పుట్టలను,చెట్లను, పూలను పూజించే గొప్పతనం మనది. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేదికలు ఇవి. ఆదివారం నుంచి బతుకమ్మ ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు, నవరాత్రుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో
గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. బతుకమ్మగా పిలిచే గౌరమ్మ అయినా, దేవీరూపాలలోని పదుగురు అమ్మలయిన లలితాదేవి, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి, పార్వతి, మహాలక్ష్మి, గాయత్రి, సరస్వతి, దుర్గ, మహిషాసురమర్దని, అపరాజితాదేవి అందరూ పరాశక్తికి చెందిన ప్రధాన, ఉపప్రధాన, అంశాత్మక స్వరూపాలేనని మన పురాణాలు చెబుతు న్నాయి. భూమిమీది మట్టి, చెట్టు, నీరు, నిప్పులలోనే కాదు, గ్రామగ్రామాన వెలసిన ఎల్లమ్మ, బాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మలు.. వంటి అమ్మలంతా ఆమెకు ప్రతీకలు, ప్రతిరూపాలే. ఇంతేనా, సమస్త సృష్టికే ఆమెనే మూలం.మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు
కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆదిశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు. ఈ తొమ్మిది రోజుల్లో- మొదటి, రెండో రోజుల్లో బొడ్డెమ్మగా, మూడో రోజు లక్ష్మీదేవిగా, నాలుగో రోజు గౌరమ్మగా ఆరాధిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మగా, ఆరో రోజు అలిగిన బతుకమ్మగా, ఏడో రోజు చకినాల బతుకమ్మగా, ఎనిమిదో రోజు దుర్గమ్మగా, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆరాధించడం సంప్రదాయం. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించడానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. ప్రకృతి నుంచి ఆవిష్కృతమైన పూల పుంత బతుకమ్మ. జలాల్లో సమ్మిళితమై, చివరికి ఆ ప్రకృతిలోనే మమేకమవుతుంది. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. నవరాత్రుల్లో చేసే
చక్రార్చనకు మరో రూపమే బతుకమ్మ ఆరాధన. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తుల సమ్మేళన రూపం ఆమె. 'ప్రకృతిని పూజించండి, పరిరక్షించండి. ఆ ప్రకృతే మిమ్మల్ని రక్షిస్తుంది' అనే సామాజిక ఆత్మీయ సందేశాన్ని బతుకమ్మ అందిస్తుంది.



## ఘనంగా ముందస్తు దసరా పండగ వేడుకలు జరుపుకున్నారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**

. ఎమ్మిగనూరు పట్టణంలో నారాయణ పాఠశాలలో ఏజీఎం రమేష్ కుమార్ గారి ఆధ్వర్యంలో ముందస్తు దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ గారు మాట్లాడుతూ అమ్మవారి నవరాత్రులు ఎంతో ఘనంగా జరుపుకుంటూ చెడుపై మంచి జరిగిన విజయాన్ని పండుగ సందర్భంగా తలుచుకుంటామని ఎంతో ఆదరాభిమానాలతో ఈ పండుగను జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ. ఓ. జాకీర్ హుస్సేన్ డీన్ గిరి ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ లావణ్య మరియు సౌజన్య పాల్గొని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు

## కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం వాహనదారులకు గ్రీన్ టాక్స్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు ఈరోజు అసెంబ్లీలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం వాహనదారులకు గ్రీన్ టాక్స్ తగ్గించడం అనేది చాలా సంతోషంగా ఉందని ప్రజలందరి తరపున చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు... లారీ అసోసియేషన్ వారు లోకేష్ అన్న పాదయాత్రలో చాలాసార్లు కలవడానికి చూశారని గత ప్రభుత్వంలో 200 ఉండే గ్రీన్ టాక్స్ ను 20 వేలు పెంచడం జరిగింది అని మళ్లీ మన ప్రభుత్వం వచ్చాక టాక్స్ తగ్గించడం అనేది వాహనదారులకు అందరికీ చాలా సంతోషకరమని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు....ఇప్పుడు మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రీన్ టాక్స్ 20 వేల నుండి 3 వేలకు తగ్గించడం జరిగిందని అది కూడా 1500 వందలు 1500 వందలు రెండు ఇన్స్టాల్మెంట్ ప్రకారం కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వడంనేది చాలా సంతోషకరంగా ఉందని అలాగే మన ప్రభుత్వం ఉన్నప్పుడు 2018 నుండి 19 వరకు 5 కోట్ల వరకు వచ్చేది అని వైసీపీ ప్రభుత్వం లో 100 కోట్లు వసులు చేశారు అని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించడంతో పాటు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, సెప్టెంబర్ 20:-**



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించడంతో పాటు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలని కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ ను ఆదేశించారు..శనివారం కృష్ణగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, సచివాలయంను కలెక్టర్ తనిఖీ చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను తనిఖీ చేస్తూ ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?? ఈరోజు ఎంత మంది వచ్చారు?? అనే వివరాలను కలెక్టర్ హెడ్ మాస్టర్ ను అడిగి తెలుసుకున్నారు... విద్యార్థుల తల్లి తండ్రులు వలసలు వెళ్తున్న సమయంలో పిల్లలను కూడా వారితో తీసుకొని వెళ్తే మీరు విద్యార్థుల తల్లి తండ్రుల వద్దకు వెళ్ళి పిల్లవాడిని ఆ విధంగా పిల్చుకొని వెళ్తే చదువు దెబ్బతింటుందని, చదువుకుంటే మంచి స్థానంలో ఉంటారు అని అవగాహన కల్పించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆదేశించారు... వంట గదిని పరిశీలిస్తూ ఈరోజు ఏ భోజనం చేశారు ?? మెనూ ప్రకారమే భోజనం చేస్తున్నారా?? అని కలెక్టర్ వంట సిబ్బందిని ఆరా తీశారు ... కలెక్టర్ స్వయంగా వండిన అన్నం, స్వీట్ పొంగల్ రుచి చూసి మరింత ఉడికించాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు..... విద్యార్థుల తల్లి తండ్రులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ ఉపాధ్యాయులు ప్రతిరోజు పాఠశాలకు వస్తున్నారా ?? పిల్లలకు ఏ విధంగా పాఠాలు చెబుతున్నారు?? ఏమైనా సమస్యలు ఉన్నాయా ?? అని కలెక్టర్ విద్యార్థుల తల్లి తండ్రులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠాలు ఏ విధంగా చెబుతున్నారు??? అర్థమయ్యే రీతిలో చెబుతున్నారా?? బాగా చదువుకొని జీవితంలో మీరు పెట్టుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు..

**సీజనల్ వ్యాధులు రాకుండా ఫాగింగ్ చేయించండి**

ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ సోర్స్ మొదలు నుండి టైల్ ఎండ్ వరకు క్లోరినేషన్ పరీక్షలు తప్పకుండా చేయాలి..కలెక్టర్ సచివాలయాన్ని తనిఖీ చేస్తూ సచివాలయం లో ఉన్న సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు అని ఆరా తీశారు... ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి ని ఆరా తీశారు... నీటి సమస్య ఏమైనా ఉందా? అని అడిగారు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ సోర్స్ మొదలు నుండి టైల్ ఎండ్ వరకు క్లోరినేషన్ పరీక్షలు తప్పకుండా చేయాలన్నారు.. వాటర్ సోర్స్ వద్ద బ్లీచింగ్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా ఫాగింగ్ ఆపరేషన్ చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.. రోడ్లు వేసే సమయంలోనే డ్రెయిన్లు కూడా వేసే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.. త్రాగునీటి పైప్ లైన్ చెక్ చేసి, ఒకవేళ ఏమైనా మరమ్మతులు ఉంటే చేయించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని ఆదేశించారు.. ఇంటింటినుండి చెత్త సేకరణ పనులు ఖచ్చితంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ సెక్రటరీ నీ ఆదేశించారు... ప్రతి ఇంటిలో చెత్తను తడి, పొడి చెత్తలుగా విభజించి పెట్టుకునే విధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సర్పంచ్ కి సూచించారు.. ఈ క్రాప్ బుకింగ్ ఎంత వరకు చేశారని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు...

కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి ఐసిడిఎస్ పిడి విజయ, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డిపిఓ భాస్కర్, తహసిల్దార్ ప్రకాష్, ఎమ్ఈఓ సునంద, మైఖేల్, హెడ్ మాస్టర్ శేఖర్, సర్పంచ్ వరలక్ష్మి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నబీ సాయబ్, జడ్పీటీసీ సుభాషిని, తదితరులు పాల్గొన్నారు ..

## జిల్లాలోని మిగిలిన 206 చెరువులు నీటితో నింపటానికి చర్యలు తీసుకోవాలి

**భూగర్భ జలాలను గణనీయంగా పెంచాలి**



కర్నూలు, సెప్టెంబర్ 20: – జిల్లాలోని మిగిలిన 206 చెరువులు నీటితో నింపటానికి చర్యలు తీసుకోవాలి అని భూగర్భ జలాలను గణనీయంగా పెంచాలి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఇరిగేషన్ శాఖ సమీక్షా సమావేశంలో సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సాయంకాలం జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ శాఖ సమీక్షా సమావేశం నిర్వహించి ప్రాజెక్టుల పురోగతి, సాగునీటి సదుపాయాలు, నిల్వలు, నీటి పంపిణీ కి సంబంధించిన ప్రణాళికలు, మరియు కావలసిన ఏర్పాట్లపై వివరంగా ఆరా తీశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రముఖ నీటి వనరుల ప్రాజెక్టులు వేదవతి , క్రిష్ణగిరి, గుండ్రేవుల, గాజులదిన్నె కోసిగి, పందికోన( పత్తికొండ ) , హాలహర్వి, మొలగవల్లి , హెచ్ ఎన్ ఎస్ ఎస్, టి బి ఎల్ ఎల్ సి మొదలగు ప్రాజెక్టులు వాటి వివరాలు, నీటి లభ్యత ,ఆయకట్టు, మిగిలిన సర్వే పనులు, చెల్లించవలసిన మొత్తాలు మొదలగు విషయాల పై వివరంగా ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ముఖ్యంగా అవార్డు అయిన భూములకు ఎంత సొమ్ము చెల్లించాలి అన్న విషయాలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మరియు ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో చేసిన ఒక నివేదికను వెంటనే సమర్పించవలసిందిగా ఆదేశించినారు. జిల్లాలో హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నింపుతున్న 40 ట్యాంకులు కు అదనంగా మిగిలిన 206 చెరువులను నింపడానికి తీసుకోవలసిన చర్యలను , ఖర్చు వివరాలను నివేదిక ద్వారా వెంటనే తెలియపరచవలసిందిగా అధికారులను ఆదేశించారు.జిల్లాలో భూగర్భ జలాలను పెంచడానికి అన్ని చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూపరిండెంట్ ఇంజనీర్ బాలచంద్రారెడ్డి,ఎస్ఈ ఆర్ డబ్లు ఎస్ మానోహర్ ,హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండు రంగయ్య,ఎస్ డి సి లు వెంకటేశ్వర్లు, అనూరాధ , ఇంజనీర్లు ప్రసాద్, గుణకర్ రెడ్డి , రామ కృష్ణ, యురీనీట్ 3 చెందిన అధికారులు పాల్గొన్నారు.



## రాయచోటి నియోజకవర్గం రైతులకు శుభవార్త

**అమరావతి , సెప్టెంబర్ 19.**

రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని అసెంబ్లీ లో మర్యాదపూర్వకంగా కలిశారు.శ్రీనివాసపురం మండిపల్లి నాగిరెడ్డి హంద్రీ%-%నీవా (%ఎచీూా%) మెయిన్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గారికి మంత్రి వినతి పత్రం అందజేశారు.25 వేల ఎకరాలకు సాగునీటి లాభం ఈ ఆయకట్టు నిర్మాణం పూర్తయితే రాయచోటి, చిన్నమండెం, సంబేపల్లి మండలాల్లోని 25 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాల నిల్వలు పెరుగుతాయని మంత్రి వివరించారు.త్వరలో ప్రారంభం కానున్న రూ.450 కోట్ల నిర్మాణ పనులుహంద్రీ%-%నీవా మెయిన్ కెనాల్ ఫేజ్-1లో భాగంగా రూ.450 కోట్ల నిర్మాణ పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రిని మంత్రి కోరారు.సీఎం హామీ ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, హంద్రీ%-%నీవా మెయిన్ కెనాల్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రికి హామీ ఇచ్చారు.




## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు. ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారులు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు.

## బండి జయరాజుగారి కుటుంబాన్ని పరామర్శించిన మాండ్ర, ఎమ్మెల్యే..





పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామంలో నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు బండి జయరాజు గారి తల్లిగారు ఇటీవల మరణించడం జరిగినది. బండి భాగ్యమ్మ గారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డిగారు, నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య గారు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద రెడ్డి గారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొనడం జరిగినది.

## పిచ్చోడి చేతిలో రాయిలా.. ట్రంప్ నిర్ణయాలు !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో అధికారం..పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని అమెరికన్లే ఆందోళన చెందుతున్నారు. ఎందుకు ఓటేశామా..అని అమెరికన్ల తో పాటు ఎన్నారైలు కూడా నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఎందుకటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారో తెలియడం లేదు. ఇలాంటి నిర్ణయాలతో విదేశీయులతో పాటు, అమెరికన్లు కూడా తీవ్ర ప్రభావానికి లోనవుతున్నారు. ప్రధానంగా ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి. ఉపాధి దక్కడం లేదు. విదేశీయులపై ఆంక్షల వల్ల, ట్రంప్ సుంకాల వల్ల అమెరికా ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోంది. ఎప్పుడు మాంద్యం ముంచుకొస్తుందో అన్న భయం వెన్నాడుతోంది. తాజాగా హెచ్1 బి వీసాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై టెక్ కంపెనీలు సైతం ఆందోళనచెందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాలి. ఇది అమలు సాధ్యమా కాదా అన్నది ఓ నాలుగైదు రోజుల్లో తేలనుంది. అయితే ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా అమెరికాలో ఉద్యోగావకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం ... గత నెలలో వ్యవసాయేతర ఉద్యోగ నియామకాలు అంచనాల కంటే తగ్గి 22 వేలకు పరిమితమయ్యాయి. అదే సమయంలో నిరుద్యోగిత రేటు- 4.2 శాతం నుంచి 4.3 శాతానికి పెరిగింది. అంతేకాదు, మే, జూన్ నెలలకు విడుదల చేసిన ఉద్యోగ గణాంక అంచనాలను కూడా భారీగా తగ్గించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందనడానికి ఇది సంకేతమని విశ్లేషకులు అంటున్నారు. ట్రంప్ సుంకాలు అమెరికన్ కార్పొరేట్ కంపెనీల లాభాలపైనా ప్రభావం చూపనున్నాయని, దాంతో కంపెనీలు వ్యయ నియం త్రణపై దృష్టి సారిస్తాయని, పర్యవసానంగా అక్కడి జాబ్ మార్కెట్ మరింత బలహీనపడే అవకాశాలు న్నాయని జాండీ వివరించారు. అమెరికాకు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని ప్రముఖ ఆర్థిక రేటింగ్ కంపెనీ మూడీస్ చీఫ్ మార్క్ జాండీ హెచ్చరించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న విధాన నిర్ణయాలే ఇందుకు కారణమని ఆరోపించారు. ఇటీవల ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌లు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. టారిఫ్‌లు ఆయా దేశాలతో పాటు- అమెరికాపైనా ప్రభావం చూపిస్తాయని, దీనికితోడు ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానం ఉద్యోగ నియామకాలను నెమ్మదించేలా చేసిందని చెప్పారు. ఫెడరల్ రిజర్వ్ విషయంలో ట్రంప్ నిర్ణయాల ప్రభావం వ్యాపార రంగంపై భారీగా ఉందని, పెట్టు-బడులు మందగించాయని వివరించారు. వీటన్నింటి ఫలితంగా అమెరికా ఆర్థికవృద్ధి నెమ్మదించడంతో పాటు- ద్రవ్యోల్బణం పెరుగుతోందని జాడీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఆర్థిక మందగమనం లక్షణాలు ఇంకా బయటపడనప్పటికీ నిర్మాణ రంగంతోపాటు- ఉత్పాదక రంగంలో సూచనలు కనిపిస్తు న్నాయని అన్నారు. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రభావం అమెరికాలోని వినియోగదారుడిపై ఇంకా పూర్తిస్థాయిలో కనిపించడంలేదని జాడీ తెలిపారు. ఈ సందర్భంగా మదుపరులను జాడీ హెచ్చరిస్తూ ఆర్థిక మాంద్యంలో ఏ స్టాక్ కూడా సురక్షితం కాదని సూచించారు. యూఎస్ జీడీపీలో మూడోవంతు అంటే 33.33 శాతం ఇప్పటికే తిరోగమనంలోకి జారుకుందని జాండీ తెలిపారు. రాష్ట్రాలవారీగా చూస్తే, వ్యోమింగ్, మోంటానా, మిన్నెసోటా, మిస్సిస్సిప్పీ, కాన్సాస్, మసాచుసెట్స్‌కు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలకు భారీగా కోతపెట్టడంతో వాషింగ్టన్ డీసీ కూడా ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందని అన్నారు. 2008లో అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ముందే అంచనావేసిన ఆర్థికవేత్తల్లో జాండీ ఒకరు. ఆ సంక్షోభం అమెరికాతో పాటు మొత్తం ప్రపంచాన్ని కుదిపేసిన సంగతి విదితమే. అమెరికాలో ధరలు, ముఖ్యంగా నిత్యావసరాల రేట్లు- మళ్లీ పెరుగుతున్నా యని.. త్వరలోనే అందుకోలేని స్థాయికి ధరలు ఎగబాకవచ్చని జాండీ అన్నారు. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నా యన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్

ఈరోజు ఓర్వకల్ మండల కేంద్ర%శీ% లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువనాయకులు గౌరు జనార్దన్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా గౌరు జనార్దన్ రెడ్డి గారు మాట్లాడుతూ.. మహిళలు, గర్భిణీ స్త్రీలు %-% బాలింతలకు ఆరోగ్య సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వ%శీ% ప్రత్యేకంగా ఈ "స్వస్థ్ నారీ %-% శక్తి పరంపర" పథకాన్ని ప్రారంభించిందని అన్నారుఈ పథకం కింద మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం, సురక్షిత ప్రసవం, పిల్లలకు టీకాలు, రక్తహీనత నివారణ వంటి సేవలు అందుతాయని తెలియజేసారు. రాష్ట్రంలో మాతా, శిశు ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి మహిళా నాయకులు, స్థానిక మహిళలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్



# చక్కటి ప్రణాళికలతో ఉన్నత లక్ష్యాలు సాధించాలి

**రాయచోటి, సెప్టెంబర్ 20: (ఉదయం ప్రతినిధి)**




విద్యార్థులు చక్కటి ప్రణాళికలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని రాయచోటి ట్రాఫిక్ సీఐ కులాయప్ప సూచించారు. శనివారం అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి ట్రాఫిక సిఐ కుళ్లాయప్ప, గెస్ట్ ఆఫ్ హానర్‌గా ప్రసిద్ధ మోటివేషనల్ స్పీకర్ జి. రామమూర్తి హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి కుళ్లాయప్ప మాట్లాడుతూ "ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విద్యార్థులు తమ చదువును చక్కటి ప్రణాళికతో ముందుకు తీసుకెళ్లి, ఉన్నత లక్ష్యాలను సాధించాలి. కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు. యువత డ్రగ్స్ బారిన పడకుండా, ర్యాగింగ్ సంస్కృతి నుండి దూరంగా ఉండి, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, జూనియర్స్ మరియు సీనియర్స్ మధ్య సోదరభావాన్ని కొనసాగించాలని" సూచించారు. శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కె.పీ.వి. సుబ్బయ్య మాట్లాడుతూదేశ భవిష్యత్తు యువతరమే. ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి. వెనుకబడిన ప్రాంతమైన రాయచోటిలో ఈ సాంకేతిక విద్యాసంస్థను స్థాపించి పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాం. గత 24 ఏళ్లుగా ఈ సంస్థ విశ్వవిద్యాలయ పరిధిలో అద్భుతమైన ఫలితాలను సాధించింది. అనేక గోల్డ్ మెడల్స్, ప్రతిభా పురస్కారాలు పొందడం కళాశాల గర్వకారణం. మా విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్, బ్యాంకింగ్, సాఫ్ట్వేర్, అఖిల భారత మరియు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారు" అని గర్వంగాతెలిపారు. మోటివేషనల్ స్పీకర్ శ్రీ డి.జి. రామమూర్తి మాట్లాడుతూ ఈ విద్యాసంస్థ ఎల్లప్పుడూ విద్యా బోధనలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ, నాక్ గుర్తింపు మరియు అటానమస్ హోదా సొంతం చేసుకుంది. పరిశ్రమలతో విద్యార్థులకు వారధిగా నిలుస్తూ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఎంబీఏ విభాగాల విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతోంది" అని వివరించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ప్రతిభావంతులైన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను బహూకరించారు. అనంతరం విద్యార్థులు ఉల్లాసభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలతో వేదికను కళకళలాడించారు. కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించింది.

అసిస్టెంట్ డైరెక్టర్ డా. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ "పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కల్పవృక్షంలా నిలుస్తున్న ఈ సంస్థను నెలకొల్పిన కె.పి.వి. సుబ్బయ్య గారికి అధ్యాపకులు, విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డా. వి. వెంకటరమణ, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్య అతిథులను సన్మానిస్తున్న ఇంజనీరింగ్ అధ్యాపక బృందం

# హెూంగార్డ్స్ సిబ్బంది కి ఉలెన్ జాకెట్స్ , రెయిన్ కోట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.,

**ఉదయం న్యూస్ వనపర్తి.**



హెూంగార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు జిల్లా ఎస్పీవర్షాకాలంలో,చలికాలంలో హెూంగార్డ్స్ అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విదుల నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్ మరియు రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.అన్నారు

శనివారం రోజు జిల్లా పోలీసుకార్యాలయంలో జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనిజిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్., డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ మరియు రెయిన్ కోట్స్ ను హెూంగార్డ్స్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్స్ పోలీసుశాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో,చలికాలంలో హెూంగార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విదుల నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్ , రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హెూంగార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని,రాష్ట్ర పోలీసుశాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సి సి ఎస్ సీఐ, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్ , హెూం గాడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుమేధ పాఠశాలలో ముందస్తు దసరా ఉత్సవాలు

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



బేతంచర్ల పట్టణంలోని సుమేధ ఆంగ్ల పాఠశాలలో శనివారం నాడు పాఠశాల సెక్రెటరీ విజయ నాగరాజు ఆధ్వర్యంలో యూకేజీ చదివే విద్యార్థులకు ముందస్తు దసరా ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మహిషాసుర మర్దిని వేషధారణలో విద్యార్థులు అలరించారు. తరగతి ఉపాధ్యాయురాలు మహాలక్ష్మి విద్యార్థుల వేషధారణలో తోడ్పాటు అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మహిషాసుర మర్దిని వేషధారణలో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు.

# రాయచోటిలో వర్ష బీభత్సం - నలుగురు మృతి

**రాయచోటి, సెప్టెంబర్ 20: (ఉదయం ప్రతినిధి)**







కరువుకు నిలయమైన రాయచోటిలో వర్షం బీభత్సం సృష్టించింది. ఎన్నడూ లేని విధంగా నాలుగు గంటల పాటు జోరుగా వర్షం కురవడంతో పట్టణంలోని డ్రైనేజీ కాలువలు పొంగిపొర్లాయి. వీధుల వెంబడి మోకాళ్ల లోతు నీళ్లు ప్రవహించాయి. ఈ డ్రైనేజీ కాలువలలో వేర్వేరు ఘటనలలో నలుగురు కొట్టుకుపోయి మృతి చెందారు. మరో ఆరుగురి ప్రాణాలను పోలీసులు కాపాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాయచోటిలో వర్షం బీభత్సం సృష్టించి విషాదం నింపింది .పూర్తి వివరాల్లోకి వెళితే అన్నమయ్య జిల్లా రాయచోటిలో శు క్రవారం రాత్రి, శనివారం వర్ష బీభత్సం సృష్టించింది. రెండు వేర్వేరు ఘటనల్లో నలుగురు మృతి చెందారు. ఈ సంఘటనలతో రాయచోటి లో విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి ఎస్. ఎన్. కాలనీలోని అంగన్వాడీ వెనుకవైపు డ్రెయినేజీ కాలువ వరద నీటిలో తల్లీ కుమార్తె, మరో యువకుడు కొట్టుకుపోయారు. తల్లీబిడ్డను కాపాడబోయి వరద నీటిలో యువకుడు కొట్టుకుపోయారు. వరదలో కొట్టుకుపోయి మృతి చెంది గవర్నర్ ఫంక్షన్ హాల్ వద్ద ముగ్గురి మృతదేహాలు బయటపడ్డాయి. "పోలీసులు మృతదేహాలను వెలికితీశారు. కాగా పట్టణంలోని కొత్తపేటలోని డైట్ మున్సిపల్ పార్క్ వద్ద ఆటో కొట్టుకుపోవడంతో ప్రమాద సమయంలో ఆటోలో ఏడుగురు పిల్లలు ఉన్నారు. గమనించిన స్థానికులు ఆరుగురు పిల్లలను కాపాడారు. వరదల్లో ఆరేళ్ల చిన్నారి గల్లంతై మృతి చెందారు. డిఎస్పీ కృష్ణమోహన్, ఎస్ ఐ లు బాలకృష్ణ, జహీర్ ఖాన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. సాయంత్రం ఏడు గంటల నుండి ఒక్కసారిగా మొదలైన భారీ వర్షం ధాటికి రాయచోటి లోని కాలువలు పొంగి పొర్లి. మున్సిపల్ పార్క్ వద్ద ఉన్న లోతైన కాలువ ఉండడంతో స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటో డ్రైవర్ కాలువను గమనించకపోవడంతో ఒక్కసారిగా కాలువలో ఆటో పడిపోవడంతో విషాదం చోటుచేసుకుంది. తెగిన ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. పిల్లలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని చెప్పారు. ప్రమాదకర ప్రాంతాల్లో నిఘా పెంచాలని పోలీసులను ఆదేశించారు. మైక్ ప్రకటనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సహాయక చర్యల కోసం రెస్క్యూ టీమ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. అత్యవసర సమయాల్లో అధికారులు వేగంగా స్పందించాలని తెలిపారు. శనివారం మంత్రి హుటాహుటిన రాయచోటి కి చేరుకోనున్నారు. సహాయక చర్యల్లో మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుజిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ (08561%-% 293006) ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ నిశాంత్ కుమారపేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ లో 24 గంటలు సిబ్బంది ఉండేలా ఏర్పాట్లు చేశామని, సహాయక చర్యల కోసం కంట్రోల్ రూమ్ ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మంత్రిజిల్లాలోకురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి, శనివారం కలెక్టర్, ఎస్పీలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజల భద్రత కోసం మంత్రి కీలక సూచనలు చేశారు. అనవసరంగా బయటకు వెళ్లవద్దని తెలిపారు.

# సాయిచందు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



తెలంగాణ ఉద్యమ పొలికేక తన పాటలతో ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన ప్రముఖ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మెన్ సాయిచంద్ 41వ జయంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి నాయకులతో కలసి వారి స్వగృహంలో నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస.రమేష్ గౌడ్ నందిమల్ల.అశోక్ యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి,యుగంధర్ రెడ్డి ,జోహెబ్ హుస్సేన్,ఇమ్రాన్,ఎం.బాలరాజు, సూర్యవంశం.నరేందర్,ముని కుమార్,కుమ్మరి. రామస్వామి,సలీం,చంద్రశేఖర్,నాగరాజు,వజ్రాల.రమేష్,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన శిల్ప రెడ్డి గురునాథ్ రెడ్డి

**కౌతాళం ఉదయం న్యూస్:**



బాపురం గ్రామంలో డీఎస్సీ 2025 సంవత్సరంలో నూతన ఉపాధ్యాయ పదవి బాధ్యతలు స్వీకరించిన వారందరికీ సర్పంచ్ శిల్పారెడ్డి .గురునాథ్ రెడ్డి ,జయపాల్ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాపురం గ్రామంలో ఏకంగా ఆరు మంది ఉపాధ్యాయ పోస్టులు సాధించడం సంతోషంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెడుతున్న టీచర్లంతా ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో క్రమశిక్షణతో మెలిగి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత శిఖరాలకు చేర్చాలని సూచించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ మరియు ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు,టీచర్లు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా భాష్యం స్కూల్లో ముందస్తు దసరా వేడుకలు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణం లో భాష్యం స్కూల్లో శనివారం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ సార్, జెడ్ఈఓ మాచాని కవిత గారి ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ నాగరాజు ఆధ్వర్యంలో ముందస్తు దసరా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్ఈఓ మాచాని కవిత మాట్లాడుతూ చెడు మీద మంచి విజయం సాధించిన గుర్తుగా అమ్మవారిని పూజిస్తూ దసరా నవరాత్రులు జరుపుకుంటారని చెప్పారు. ఈ పండుగ అశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి అశ్వయిజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా జరుపుకుంటారని తెలిపారు. ఇందులో అమ్మవారు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంలో దర్శనమిస్తారని చెప్పారు. ఇదే పండుగను తెలంగాణలో ఈ తొమ్మిది రోజులు అమావాస్య నుండి నవమి వరకు బతుకమ్మ ఆడుతారని రెండు తెలుగు రాష్ట్రాల పండగల యొక్క ప్రత్యేకతను గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇందులో పాఠశాల ఇంచార్జ్ అనురాధ గారు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ స్కాం మామూలు కేటుగాళ్లు కాదు.. ప్రభుత్వ ఖజానాకే కన్నం..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నకిలీ పత్రాలతో ఏకంగా సీఎం రిలీఫ్ ఫండ్ డబ్బులను కాజేశారు. ఆపదలో ఉన్నవారికి అందాల్సిన డబ్బులను తమ అకౌంట్లో జమ చేసుకున్నారు నకిలీ గాళ్లు. కాజేసిన సొమ్మును తలా ఇంత వాటాలేసుకుని పంచుకున్నారు.


గత ప్రభుత్వంలో ఓ మినిస్టర్ పేషీలో పనిచేసిన మోసాన్ని కూపీ లాగారు పోలీసులు. సీఎం రిలీఫ్ ఫండ్..ఆపదలో ఉన్న వారికి ఇదో ఆపన్నహస్తం. ఆస్పత్రుల పాలైన. ప్రాణాలు కోల్పోయిన లేదా విపత్తులో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ఆర్థికంగా సహాయం అందించేదే సీఎం రిలీఫ్ ఫండ్. ఇలాంటి డబ్బులను కూడా కాజేశారు కేటుగాళ్లు.

ఆయన పేరు పొట్ల రవి. కరీంనగర్ జిల్లా గోదావరిఖనికి చెందిన వ్యక్తి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఓ మంత్రి పేషీలో పనిచేశాడు. మంత్రి వద్ద అన్ని పనులు చక్కబెడుతూనే. సీఎం రిలీఫ్ ఫండ్కి సంబంధించిన ఫైల్స్ కూడా చేసేవాడు. మంత్రి సిఫారసుతో మంజూరైన చెక్కులను బాధితులకు అందేలా చూసేవాడు. ఈ క్రమంలో బాధితులకు మంజూరైన 230 సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాజేశాడు పొట్ల రవి. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే.. ఈ చెక్కులను తన ఆధీనంలోకి తీసుకున్నాడు. ఇవన్నీ మంజూరైనా సరే. లబ్ధిదారులకు పంపిణీ చేయబడని చెక్కులు.. ఇందులో ఫాలోఅప్ చేయని లబ్ధిదారులను గుర్తించాడు. సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసి ఆపై వస్తుందో రాదో అని ఆశలు వదులుకునే వాళ్లుంటారు. చెక్కులు మంజూరైన విషయం కూడా తమకు తెలియదు. రెగ్యులర్ ఫాలోఅప్ చేస్తే తప్ప విషయం తెలియదు. అలాంటి 19 చెక్కులను తన వద్ద ఉంచుకున్నాడు పొట్ల రవి.నకిలీ వ్యక్తుల ఖాతాల్లోకి సొమ్ము?

ఈ 19 లబ్దిదారుల పేర్లతో మ్యాచ్ అయ్యేలా కొందరు నకిలీ వ్యక్తులను సృష్టించాడు పొట్ల రవి. వీళ్లే అసలైన బాధితులుగా..వీళ్ల పేర్ల మీదే సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయినట్లు నకిలీ డాక్యుమెంట్లు రెడీ చేశాడు. వీటి ద్వారా ఆ 19 చెక్కులకు చెందిన 8 లక్షల 71 వేల రూపాయలను నకిలీ వ్యక్తుల ఖాతాల్లో జమ అయ్యేలా చేశాడు. ముందుగానే కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం.. నకిలీగాళ్లంతా కలిసి ఆ డబ్బులను తలా ఇంత పంచుకున్నారు. పక్కా సమాచారం ఉన్న జూబ్లీహిల్స్ పోలీసులు కూపీ లాగారు. డొంక కదిలింది. నకిలీ బాగోతం బయటపడింది. అసలు సూత్రదారుడు పొట్ల రవితోపాటు, లబ్ధిదారులుగా నటించిన జనగామ నాగరాజు, మటేటి భాస్కర్, ధర్మారం రాజు, కాంపల్లి సంతోష్, చిట్యాల లక్ష్మి, అసంపెల్లి లక్ష్మి లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు గుర్తించారు పోలీసులు. వీరి కోసం గాలిస్తున్నారు. దుర్వినియోగం ఐన నిధులను తిరిగి స్వాధీనం చేసుకునే పనిలో ఉన్నామని వీటిని అసలైన లబ్ధిదారులకు అందేలా చూస్తామంటున్నారు పోలీసులు.

# రాబోవు రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలి

**కౌతాళం నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు**



**కౌతాళం ఉదయం న్యూస్**

తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ నీలి రాజానంద్ మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించిన కౌతాళం నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా ఏళ్ల నుంచి టిడిపి పార్టీ కోసం కృషి చేస్తూ ప్రతి టిడిపి కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ అభ్యున్నతికి పాటుపడిన మంచి వ్యక్తి. అలాంటి వ్యక్తిని పార్టీ గుర్తించి కౌతాళం గ్రామ అధ్యక్షులుగా నియమించడం చాలా సంతోషకరం అని కొనియాడారు. పార్టీలో కష్టపడుతూ ప్రజల మన్ననలు పొంది ఉన్నత స్థానాలకు ఎదగాలని కౌతాళం నాయి బ్రాహ్మణ సేవ సంఘం తరఫున కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌతాళం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు శివరాజు, ప్రధాన కార్యదర్శి ఈరన్న, కోశాధికారి రామకృష్ణ (కిట్టు), కన్వీనర్ తిక్కయ్య, లక్ష్మన్న, సోషల్ మీడియేటర్ అనిల్ కుమార్, రవి, అశోక్ కుమార్,కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులుగా రమేష్

**బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ కు కృతజ్ఞతలు తెలియజేసిన రమేష్**




**కౌతాళం ఉదయం న్యూస్::**

బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ శనివారం బదినేహాల్ గ్రామా బిజెపి నాయకులు రమేష్ ను బిజెపి ఎస్సీ మోర్చా కౌతాళం మండల అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ బిజెపి రాష్ట్ర పార్టీ నాయకత్వానికి మరియు బిజెపి కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న మరియు బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ విజయ్, జనసేన మండల నాయకులు చిన్న మరియు తదితరులు పాల్గొని రమేష్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణలో పోలీసులకే రక్షణ కరువు?

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఏకంగా పోలీస్ స్టేషన్‌లోనే హెడ్ కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసి పారిపోయిన దుండగుడు.

నిర్మల్ జిల్లా కుభీర్ పోలీసుస్టేషన్‌లో ఓ హెడ్ కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసిన దుండగలు, శుక్రవారం నిన్న రాత్రి 10 గంటల ప్రాంతంలో కత్తితో పోలీస్ స్టేషన్‌లోకి వచ్చిన వ్యక్తి, నేరుగా ఎస్ఐ గదిలోకి వెళ్తుండగా అడ్డుకున్న హెడ్ కానిస్టేబుల్ టి. నారాయణ,అయితే వెంటనే తన వద్ద ఉన్న కత్తితో ఆయన కడుపులో పైభాగంలో పొడిచిన నిందితుడు. అక్కడే ఉన్న హెూంగార్డు గిరిధారి అడ్డుకోవడానికి రాగా, బలంగా తోసేయడంతో అతని చేతులకు గాయాలు, వీరి అరుపులకు మిగతా సిబ్బంది, స్టేషన్ వెనుక క్వార్టర్లలోని పోలీసులు రావడంతో పరారైన నిందితుడు. గాయపడిన నారాయణ,గిరిధారిలకు కుభీర్‌లో ప్రాథమిక చికిత్స అందించి,భైంసా ఏరియా ఆసుపత్రికి తరలింపు. దాడికి పాల్పడిన వ్యక్తి మహారాష్ట్ర ప్రాంతం నుంచి వలస వచ్చినట్లు భావిస్తున్న పోలీసులు.

## ఇరిగినేని కి ఘనంగా నివాళులర్పించిన దారపనేని

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**



కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 87వ జయంతి సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం రాజకీయాలలో మకుటం లేని మహారాజుగా, పేదల పాలిటి పెన్నిధి గా, నియోజకవర్గ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి, నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం మా పెద్దాయన ఇరిగినేని అని దారపనేని పేర్కొన్నారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, నూతంగి నారాయణ, నూతంగి నరసింహారావు, గుర్రం రామసుబ్బారావు, చెనికల చిన్న మాల కొండయ్య, నాగేశ్వరరావు, గోగుల వెంకటేశ్వర్లు, బొడ్డు సుధాకర్, రవి తదితరులు ఘనంగా పెద్దాయన ఇరిగినేని కి ఘనంగా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఉల్లి రైతులకు ఆర్థిక భరోసాను కల్పించిన కూటమి ప్రభుత్వం

**హెక్టారుకు 50 వేల చొప్పున అందజేయనున్న ప్రభుత్వం.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



రాష్ట్ర వ్యాప్తంగా ఉల్లి పంటను సాగు చేసిన రైతుల పరిస్థితులను అర్థం చేసుకొని కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసాను కల్పించిందని తుగ్గలి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మన్న,డీలర్ అయ్యన్న,రాతన మైరాముడు లు తెలియజేశారు.శనివారం రోజున విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉల్లి సాగు చేసిన రైతులకు ఆర్థిక భరోసా కల్పించడానికి కూటమి ప్రభుత్వం హెక్టారుకు 50 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయుచున్నట్లు వారు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల సంక్షేమం కోరుకుంటుందని వారు తెలియజేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి రైతులు మద్దతు ధర లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం ఎటువంటి పంట నష్టపరిహారాన్ని అందజేయలేదని వారు విమర్శించారు.కూటమి ప్రభుత్వం ఉల్లి రైతులకు మద్దతు ధర ప్రకటిస్తూ,పంట నష్టపరిహారాన్ని అందించిందని వారు తెలియజేశారు.ఉల్లి పంటను సాగు చేసి పంట నమోదు చేసుకున్న ప్రతి ఒక్క రైతుకు కూటమి ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని అందజేస్తుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాము,రైతులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక తో ముందుకు సాగితే అద్భుతాలు సాధించవచ్చు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



యువత ప్రణాళిక తో ముందుకు సాగితే జీవితంలో ఎన్నో అద్భుతాలు సాధించవచ్చని హైదరాబాద్ రక్షణ ఐ.ఏ.ఎస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ యం.మమత అన్నారు. శనివారం శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ %ం% పీజీ (అటానమస్) కళాశాల,బద్వేల్ లో వ్యక్తిత్వ వికాసం పట్ల విద్యార్థులతో జరిగిన సమన్మయ సమావేశం లో ఆమె పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే క్రమం లో ఓపిక తో సిద్ధం కావాలని. కేవలం ఒక్కసారి ప్రయత్నించి విఫలం చెందితే ఇక ఉద్యోగాలు రావని వెనకడుగు వేసేవాళ్ళు చాలామంది ఉన్నారని, అలా చేయకుండా చివరి వరకు నమ్మకంతో ప్రయత్నిస్తూ ఉండాలని ఆమె తెలిపారు. విజయం సాధించిన ప్రతి ఒక్కరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలకు సంసిద్ధం కావాలని ఆమె విద్యార్థులకు సలహా ఇచ్చారు. సివిల్స్, గ్రూప్స్ కు సిద్ధమయ్యే విద్యార్థులు ఆరవ తరగతి నుంచి ఎన్. సి. ఇ. ఆర్. టి పాఠ్యాంశ పుస్తకాలని అనుసరించమని సలహా ఇచ్చారు. నాగభూషణం కళాశాల విద్యార్థులకు గ్రూప్స్ కోచింగ్ విషయంలో సహాయం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు.కష్టపడనిదే ఫలితం దక్కదని, విజయసాధనలో ఎన్నో బడిదుడుకులు ఉంటాయని ధైర్యం తో ముందుకు సాగితేనే వాటిని చేరుకోవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు ,శిక్షకులు డాక్టర్ కే.నరసింహారెడ్డి అన్నారు. జీవితంలో ముందుకు సాగాలంటే యువత వ్యక్తిత్వ వికాసం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. కొద్దిపాటి వైఫల్యానికే యువత జీవితం మీద ఆశలు కోల్పోయి బలవన్మరణానికి పాల్పడుతున్నారని, అలా చేయకుండా ఓపికతో, ఆశాభావంతో ముందుకు సాగాలని ఆయన కోరారు.

## వనపర్తి పట్టణంలోని ఎనిమిదో వార్డ్ జంగాలగుట్ట పార్కులో స్వచ్ఛభారత్. కార్యక్రమంలో పాల్గొన్న. ఉందే కోటి అంజి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి పట్టణంలోని ఎనిమిదో వార్డ్ జంగాల గుట్ట పార్క్ లో పెరిగిన చెట్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు పక్షం రోజులు 15 రోజుల కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి తెలంగాణ విమోచన దినోత్సవ పక్షం రోజుల ఇన్చార్జి కన్వీనర్ ఉందే కోటి అంజి పాల్గొని పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ , పెద్దిరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి, బాసెట్టి శ్రీనివాసులు, నవీన్ కుమార్, గజరాజుల తిరుమలేష్,కడమంచి శివ, సంద వెంకటేష్, పవన్, విజయ్ కుమార్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పచ్చదనం,పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం

**రాతన గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన కార్యక్రమం.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




పరిసరాల పచ్చదనం,పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్,డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి లు తెలియజేశారు.శనివారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామం నందు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వచ్ఛతా -హి-సేవ కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రార్థన గ్రామంలోని బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు.అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి పచ్చదనం పెంపుదల,పరిశుభ్రత కొరకు పాటించవలసిన విషయాలను వారు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం రాతన గ్రామ వీధులలో విద్యార్థుల ద్వారా స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన ర్యాలీను అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్వర్ భాష,మాజీ సర్పంచ్ మనోహర్ చౌదరి,హెడ్మాస్టర్ కృష్ణమూర్తి, ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ రోజా రాణి, గ్రామ సచివాలయ సిబ్బంది,రాతన గ్రామ నాయకులు మైరాముడు,ఆంజనేయులు, సీతారాముడు,శ్రీనివాసాచారి,విద్యార్థినీ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులు, సిబ్బంది ఆయుధాలపై పరిజ్ఞానం పెంచుకోవాలి జిల్లా ఎస్పీ :రావుల గిరిధర్ ఐపీఎస్.

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఆయుధాల నైపుణ్యాన్ని పరీక్షించుకున్న జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది.: క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి వనపర్తి జిల్లా పోలీసుకు మంచి పేరు తేవాలి: జిల్లాలో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీసవనపర్తి జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. శనివారం రోజు ఉదయం జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి 10వ పట్టాలియన్ ఫైరింగ్ రేంజ్ లో ఈ ఏడాది ఫైరింగ్ ప్రాక్టీసు 3 రోజులు నిర్వహించారుఈ ఫైరింగ్ ప్రాక్టీసులో పోలీసులు వారి విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీసులో చేయించారు. ఒక్కొక్కరికి పది రౌండ్లు చేసే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ , వనపర్తి జిల్లా సాయిదలాలఅదనపు ఎస్పీ జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఫైరింగ్ చేసి ఆయుధ నైపుణ్యాన్ని పరీక్షించుకున్నారు.

జిల్లా ఎస్పీ ఫైరింగ్ ప్రాక్టీసులో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. అదేవిధంగా ఫైరింగ్ లో ప్రతిభను కనబర్చిన పోలీసు అధికారులు,సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, విధినిర్వహణలో వినియోగించే ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయుధాలను క్రమం తప్పకుండా శుభ్రపరచుకోవాలని ఆదేశించారు.

సమయం దొరికినప్పుడు సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించాలి. చెడు అలవాట్లకు లోనుకాకూడదు అన్నారు. పోలీసులు మంచిజీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని వనపర్తి జిల్లాకు, తెలంగాణ పోలీసుశాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు.

ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న,

ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడువ్యసనాలకు,చెడు స్నేహాలకు అలవాటుపడి, విధులలో నిర్లక్ష్యంతో, పోలీసుశాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని. రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు .ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాలు కాపాడండి సాగునీటి తరలింపు నిర్ణయంపై పునరాలోచించాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి.

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుల సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి మాట్లాడుతూ ఏదుల జలాశయం నుంచి డిండి జలాశయానికి 30 టీఎంసీల సాగునీటి తరలింపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం పై ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల ప్రజలకు తీవ్ర నష్టం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. లేదని ప్రభుత్వం కనుక ముందుకు వెళ్తే వట్టెం, కరివేన, ఉదండాపూర్ రిజర్వాయర్లు నింపి రైతులకు లిఫ్ట్ చేసేందుకు సాగునీరు అందుబాటులో ఉంటుందని వివరించారు. మహబూబ్ నగర్ జిల్లా కరువు పీడిత జిల్లా కావడంతో ఇక్కడ కేవలం 36 లక్షల ఎకరాల సాగు భూమి మాత్రమే ఉందని తెలిపారు. ఇప్పటివరకు జూరాల, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా 1,2, కోయిల్ సాగర్ ఎల్ఐఎస్ వంటి అన్ని సాగునీటి ప్రాజెక్టుల నుంచి ఏడు లక్షల నుంచి 8 లక్షల ఎకరాలకు మించి సాగునీరు అందని విషయాన్ని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో 24, 7 లక్షల ఎకరాల సాగు భూమి ఉండగా ఆ భూములకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఏఎమ్ఆర్పి, మూసి ప్రాజెక్టు, గోదావరి నది నుంచి దాదాపు 17 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్న విషయాన్ని పేర్కొన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగం నుంచి దేవరకొండ, మునుగోడు ప్రాంతంలోని 5 లక్షల నుంచి 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్న విషయాన్ని స్పష్టం చేశారు. శ్రీశైలం జలాశయం వరద నీటి నుంచి తీసుకుంటున్న 2 టీఎంసీల నీటితో నార్లాపూర్, ఏదుల, వట్టెం, ఉదండాపూర్ రిజర్వాయర్ల ద్వారా మహబూబ్ నగర్ జిల్లాలో 7 లక్షలు, రంగారెడ్డి జిల్లాలో 5లక్షలు,

నల్గొండ జిల్లాలో 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే అరకొరగా సాగునీరు అందుతున్న మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల రైతుల చట్టబద్ధమైన హక్కులు కాపాడేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి కోరారు. ఈ సమావేశంలో పొలిటికల్ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జితేందర్, మహేందర్ నాయుడు, నరేందర్ సాగర్, గౌతమ్, శివ, అంజి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో దోమల నివారణకు చర్యలు

**శ్రీశైలం లో దోమ పుట్టరాదు దోమ కుట్టరాదు కార్యక్రమం**

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



శ్రీశైలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లమ్మ తోట వెనుక భాగము క్లీన్ డ్రై డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందరూ దోమల లార్వ అన్వేషణ చేసి వాటి నివారణ కొరకు అబెట్ స్ప్రే చేశారు. నీటి నిల్వ ఉన్న పాత డబ్బాలను , కొబ్బరి బొండాలను, పాత టైర్లు, ప్లాస్టిక్ డ్రమ్ములు, మొదలైన వాటిని తొలగించి తద్వారా దోమల ద్వారా వచ్చే అతి ప్రమాదకరమైన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ,మెదడు వాపు వ్యాధులు నుండి ప్రజలను కాపాడుటకు ఆరోగ్య సిబ్బంది నిరంతరం తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి వారి యొక్క విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. శ్రీవాణి దోమ పుట్టరాదు – దోమ కుట్టరాదు ఈ నినాదం ప్రకారం దోమలు కుట్టకుండా ఆంటి మస్కిటో రెఫరేటర్ వాడాలని అలాగే వేపాకు పొగ, తంగడాకు పొగ ద్వారా కూడా దోమలు కుట్టకుండా దోమల ఉధృతిని తగ్గించుకోవచ్చునని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డా. శ్రీవాణి, కె. సుబ్బారాయుడు సి హెచ్ ఓ, రేణుకదేవి, పి. అరుణ్ కుమార్ సూపర్వైజర్, సి హెచ్. పూజ సి హెచ్ ఓ, ఎం. వెంకటలక్ష్మి ఏ ఎన్ ఎం, ఆరోగ్య కార్యకర్తలు సుమలత, మంజుల, నాగమణి, లక్ష్మీదేవి, శిరీష, ఎస్తేరు రాణి,పాల్గొన్నారు.



## నో ఫ్లై జోన్ గా తెలంగాణ సచివాలయం

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

నో ఫ్లై జోన్ గా తెలంగాణ సచివాలయంతెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సెక్రటేరియట్‌ను నో ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించింది. డ్రోన్లు ఎగరవేసి, గత ప్రభుత్వ కేసీఆర్ గుర్తులు అంటూ సోషల్ మీడియాలో పెడుతున్నారని ఈ ఆంక్షలు విధించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సెక్రటేరియట్ చుట్టూ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇకపై సెక్రటేరియట్‌పై, చుట్టూ డ్రోన్ ఎగరవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## పాలమూరు రంగారెడ్డి పై సాంకేతిక అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదు.MLA మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో BRS నాయకులకు సాంకేతికపరమైన అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి విమర్శించారు.శనివారం హైదరాబాద్ గాంధీ భవన్లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో ఆయన పాల్గొని మాట్లాడారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయిందని 16-9-23 రోజున మోటర్లు ప్రారంభించామని ప్రజలంతా చెంబులు బిందెలు బకెట్లతో ఈ నీటిని తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు చేసుకోవాలని సూచించిన నాయకుల హెలికాప్టర్ హైదరాబాద్ చేరక ముందే మోటర్ బందు పెట్టారని ఆయన అన్నారు.పాలమూరు రంగారెడ్డి నిర్మాణ విషయంలో పలుమార్లు చర్చకు రావాలని సవాలు విసిరిన నేటికి మాజీ మంత్రులు గానీ మాజీ ఎమ్మెల్యేలు గానీ ఎవరు స్పందించడం లేదన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం 27 వేల 360కోట్లు ఖర్చు చేసిన ఏ ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని విమర్శించారుప్రాజెక్టు నిర్మాణ విషయంలో వారి అవగాహనరాహిత్యం ఎలా ఉందంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు మొదటి పంపు నిర్మాణాలు పూర్తికాకముందే చివరి పంపు నిర్మాణానికి టెండర్లు పిలవడం విడ్డూరమన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన అనంతర బడ్జెట్లో పాలమూరు రంగారెడ్డి నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి స్టేజి 1 స్టేజి 2 స్టేజి 3 ల ప్రకారం స్టేజీల వైజ్ గా పనులు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు.నార్లపూర్ నుంచి ఎదుల రిజర్వాయర్ వరకు 15 లక్షల క్యూసెక్కుల హార్డ్ రాక్ వచ్చిందని ఇందుకు సంబంధించి రూ. 450 కోట్ల రూపాయలు పెండింగ్లో పెట్టారని ఆయన తెలిపారు.నార్లాపూర్ ఏదుల, వట్టెం, కర్వేనా నిర్మాణాల పై రూ.6,868 కోట్లు ఖర్చు చేసి కేవలం కమిషన్లు దండుకున్నారే తప్ప రైతులకు ల్యాండ్ ఆక్వేవేషన్ డబ్బులు కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు.అప్పటికి ఇప్పటికీ ఉన్న రేట్లకు పాలమూరు రంగారెడ్డి ప్రస్తుతం పూర్తి కావాలంటే ప్రస్తుత రేట్ల ప్రకారం దాదాపు రూ.65 వేల కోట్లు ఖర్చవుతుంది అన్నారు.పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం నిర్మాణాలపై లక్షల కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరానికి నీళ్లు రాలేదన్నారు.నేటికీ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే గొలుసుకట్టు నీటి ద్వారానే ఆయకట్టుకు నీరందుతుందన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతొకలు నిర్మూలించాలి .

**కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా అవతవకలను నిర్మూలించేందుకు మరియు భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ ఉద్యమంలో భాగంగా, ఏఐసిసి మరియు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాల మేరకు బద్వేల్ లోని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో బద్వేల్ లో ఉన్నటువంటి అన్ని అన్ని మండలాలలో ఈ కార్యక్రమంలో భాగంగా ఒక లక్ష సంతకాలను ఓటర్ వివరాలతో పాటు సేకరించాలని సూచించారు అంతేకాకుండా బద్వేల్ నియోజకవర్గం లో ప్రతి మనిషికి ఒక ఓటు మాత్రమే ఉండే విధంగా ఎలక్షన్ కమిషన్ నిర్ణయం తీసుకునే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమాన్ని కూడా చేయాలని అక్కడున్న ఓటర్ల వివరాలతో పాటు వాళ్ళ సంతకాలను సేకరించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ అచ్యుతరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న రామిరెడ్డి , బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష , బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నరసింహ, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కాశినాయన మండల పార్టీ అధ్యక్షుడు పుల్లురు పెద్ద ఖాజవల్లి, గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సాంబయ్య ,బి. కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గుర్రప్ప , కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసుబ్బయ్య, బాబు, శేఖర్ రెడ్డి, అస్లాం, నాయబ్ రసూల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో అధ్యాపకుడు మృతి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆత్మకూరు : గుండెపోటుతో అధ్యాపకుడు మృతి చెందిన ఘటన కొత్తపల్లి మండలంలోని కొక్కెరంచ గ్రామంలో శుక్రవారం చోటు చేయనుకుంది. స్థానికుల వివరాల మేరకు గ్రామానికి చెందిన కలుబండి వెంకటయ్య (49) నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో కాంట్రాక్టు ప్రాతిపదికన 18 ఏళ్లుగా అధ్యాపాకుడిగా విధులు నిర్వహి స్తున్నాడు. ఈయన ప్రతి రోజు గ్రామం నుంచి నంద్యాలకు వెళ్లేవారు. అయితే చాలీ చాలని వేతనాలతో కుటుంబాన్ని నెట్టుకోచ్చేవాడు. సెలవు రోజుల్లో వ్యవసాయ పనులకు వెళ్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేవాడు. ఈ క్రమంలో వేతనం సరిపోక అప్పులు చేశాడని, ఆ అప్పులు ఎలా తీర్చాలో తెలియక తనలో తానే మదనపడుతుందేవాడని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో అప్పుల గురించి ఆలోచిస్తూ.. చాతి నొప్పితో అక్కడికక్కడే కుప్పకూలి పోయాడు. గమనించిన కుటుంబీకులు ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పడంతో కన్నీటి పర్యాంతమయ్యారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న తోటి అధ్యాపకులు గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఇంటి దిక్కు మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. అందువల్ల ప్రభుత్వం స్పందించి అదే కళాశాలలో మృతుడి భార్యకు ఉద్యోగం కల్పించి ఆ కుటుంబానికి భరోసా కల్పించాలని బాధిత కుటుంబీకులు కోరారు.

## ఈ పంట నమోదు రైతులు తప్పనిసరిగా చేయించుకోవాలి :మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఈరోజు కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఈపంట సమగ్ర తనిఖీ చేయడం జరిగింది. ఈపంట ప్రక్రియను వేగవంతం చేయాలి. రైతులు ఈపంట చేపించుకోవాలి.ఈపంట ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారు అని తెలియచేసారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి. ప్రతి రైతుకి ఒక ఐడి వస్తుందని వీటి ద్వారా వివిధ పథకాలకు రైతులు అర్హులు అవుతారని తెలియజేశారు.ప్రతి రైతు కి ఐడి తప్పనిసరి అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం,రైతుసేవ సిబ్బంది అరుణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ఎంపిక**

**నందవరం(ఉదయం న్యూస్)**




విద్యార్థినీలు క్రీడలలో ప్రతిభచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు రామకృష్ణంరాజు తెలిపారు. ఈరోజు పాఠశాల ఆవరణంలో జరిగిన అభినందన కార్యక్రమంలో మాట్లిడుతూ అండర్ -19 ఫుట్ బాల్ విభాగంలో యు.పూజ,జ్యోతి అండర్ -17 ఘట్కా క్రీడా విభాగంలో అప్సనా విద్యార్థినీలు ఎంపికయ్యారని వీరు ఎమ్మిగనూరులో ఈనెల 23,24 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు ఈ కార్యక్రమంలో పీడీలు జె. ఉమాపతి,అబ్దుల్ లతీఫ్, సూరజ్ మరియు ఉపాధ్యాయులు జి.చంద్రశేఖర్,శేఖరప్ప, బసవరాజు,ఎల్లప్ప,ఉమాదేవి, నరసన్న,ఈరన్న, ఉస్సేనీ, నర్సూభాయి,శాంతల తదితరులు పాల్గోన్నారు

## బధిరులకు మరిన్ని నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వాలి:

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సైగల భాష నేర్చుకున్న వారికి సర్టిఫికెట్లు బధిర విద్యార్థుల్లో మంచి ప్రతిభ ఉందని, వారికి చేయూతనిస్తూ మరిన్ని నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ జిల్లా యంత్రాంగం, అక్షయ ఆకృతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇండియన్ సైన్ లాంగ్వేజి పై ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆసక్తి గల ఇతర వర్గాల వారికి రెండవ దశ శిక్షణ కార్యక్రమం ముగిసింది. కోర్స్ పూర్తి చేసుకున్న వారికి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సర్టిఫికెట్ల ప్రదానం చేశారు.
ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. బధిర విద్యార్థుల్లో ఇప్పటికే చేతి కళల్లో గొప్ప ప్రతిభ ఉందని అన్నారు. వారికీ ఆర్ట్ క్రాఫ్ట్, బుక్ బైండింగ్, ఫోటో పెయింట్ వంటి వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తే భవిష్యత్తులో రాణించగలరని తెలిపారు. ఇందుకోసం ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఉన్నతాధికారులు సైన్ లాంగ్వేజీ నేర్చుకునేందుకు ఆన్లైన్ శిక్షణ తరగతులు ప్రవేశ పెట్టే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. అంధుల పాఠశాల విద్యార్థులు ఆలపిస్తున్న గేయాల చిత్రికరణలో బధిర విద్యార్థులు కూడా పాల్గొని సైన్ లాంగ్వేజిలో వారు కూడా పాడేందుకు అవసరమైన శిక్షణ, అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ట్రైన్ లాంగ్వేజ్ శిక్షణ ఇస్తున్న అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ఇన్స్ట్రక్టర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ రాంబాబు, బధిరుల పాఠశాల ప్రిన్సిపల్ కమల, అక్షయ ఆకృతి ఇన్స్ట్రక్టర్లు శైలజ, ధరణి, పర్సిస్, మణి పాల్గొన్నారు.

# సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి

## దిశా చైర్ పర్సన్, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డిజిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) సమీక్ష సమావేశం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలు పేదలకు సక్రమంగా అందించేలా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కడప పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్ పర్సన్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం స్థానిక కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్, దిశా మెంబర్ సెక్రెటరీ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో దిశా చైర్పర్సన్ కడప ఎంపీ అవినాష్ రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమా వేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధా, కడప నగర మేయర్ సురేష్ బాబు,జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవింద రెడ్డి లు హాజరయ్యారు. ముందుగా కడప పార్లమెంటు సభ్యులు అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.... దిశా కమిటీ సమీక్ష సమావేశం జిల్లాలో రెండవసారి నిర్వహించడం జరుగుతోందన్నారు. దిశా కమిటీ సుపరిపాలనతో ముందడుగు వేయడానికి కీలకమైన అంశం అని, దీని ద్వారా దేశంలోని ప్రతి గ్రామాన్ని సమర్థవంతంగా కేంద్ర ప్రభుత్వం పథకాలు పర్యవేక్షించేలా చేస్తుందన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను మానిటరింగ్ చేయడం కోసం ఈ దిశ కమిటీ ఏర్పాటు అయిందని ఈ పథకాలలో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించి వాటిని ప్రజలకు చేరవేయాలని ముఖ్య ఉద్దేశంతో ఏర్పాటు అయిందని తెలిపారు.జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచేయాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రావాల్సిన నిధులు ఏ విధంగా తీసుకురావాలి అనేది ఈ కమిటీ ద్వారా చర్చించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, పంచాయతీరాజ్ సంస్థలు, మున్సిపల్ బాడీ, స్థానిక సంస్థలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరి మధ్య మెరుగైన సమన్వయం ఉండేలా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న అరటిపంట కు క్రాప్ ఇన్సూరెన్స్ కోసం ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఉల్లి రైతులకు గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయని, ఉల్లి మార్కెటింగ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకు స్పందనగా.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12 వేల ఎకరాల్లో ఉల్లి సాగులో ఉందన్నారు. మన జిల్లాలో పండే ఉల్లి పంటను పూర్తిస్థాయిలో విదేశాలకు ఎగుమతులు చేసుకోవడం జరుగుతుంది. మనం ఉపయోగించే ఉల్లి దిగుమతి చేసుకోవడం జరుగుతోంది.

# అధిక వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలి..

**ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. జగన్నాథం, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గిడ్డయ్య లు డిమాండ్.. దేవనకొండలో ఏపీ రైతు సంఘం (ఏఐకెఎస్),సీపీఐ ఆధ్వర్యంలో కుళ్ళిన పంట పొలాల పరిశీలన..**

**ఉదయం న్యూస్: దేవనకొండ సెప్టెంబర్ 20**




అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గిడ్డయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి. పంపన్న గౌడ్ లు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ, ఏపీ రైతు సంఘం (ఏఐకెఎస్) మండల గౌరవ అధ్యక్షులు వై. కండప్ప ఆధ్వర్యంలో రైతులతో కలిసి దేవనకొండ మండలంలో అధిక వర్షాల కారణంగా కుళ్ళిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఉల్లి, పత్తి, కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దాదాపు ఒక ఎకరాకు 60వేల నుండి 90 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు. మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు, రైతు సంఘం మండల నాయకులు వీ.రాజశేఖర్,వీరంజి,వీరస్వామి, భాస్కర్, మనోజ్,శీనయ్య, భాస్కర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనీ పరిశీలించిన: మంత్రి

**నంగునూరు ప్రతినిధి, ఉదయం న్యూస్**



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తో కలిసి సందర్శించి డ్రై రన్ ద్వారా జరుగుతున్న ముడి పామాయిల్ ఉత్పత్తిని పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. ప్రపంచంలోని అత్యాధునిక యంత్రాలతో కూడిన యంత్రాలతో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా నార్మెట్టాలో అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ని నిర్మించాం.
త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించి, ఫ్యాక్టరీ వద్ద రాష్ట్రంలోని లక్షమంది ఆయిల్ ఫామ్ రైతులతో సభ నిర్వహిస్తాము.
రాష్ట్ర మంత్రిగా మొదటి సంతకం ఈ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించినది చేశాను.
ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులకు ఎక్కడ సమస్య రాకుండా చూశారు. జిల్లా అధికార యంత్రాంగం మరియు ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణ వేగంగా జరిగేలా చూశారు. వారికి అభినందనలు. అధిక వర్షాలతో మధ్యలో కొంత అంతరాయమైన పనులు వేగంగా జరిగాయి.మన దేశం ప్రతి సంవత్సరం వంట నూనె కోసం లక్ష కోట్ల రూపాయలను ఇతర దేశాలకు చెల్లిస్తుంది. కేవలం మూడు శాతం నూనె మాత్రమే మన దేశంలో తయారవుతుంది.
ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇక్కడ ఆయిల్ రిఫైనరీ కూడా నిర్మిస్తున్నాము. కల్తీ లేని స్వచ్ఛమైన వంట నూనె ఇక్కడ ఉత్పత్తి అవుతది. ఎలాంటి పొల్యూషన్ రాకుండా పామాయిల్ గింజల పిప్పి తో 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాము. కరెంటు ఇబ్బందికి కూడా ఫ్యాక్టరీ కి ఉండదు. గింజల నుంచి కూడా ఆయిల్ ను ఉత్పత్తి చేస్తున్నాము. దాంతో రైతులకు మరింత ఆదాయం సమకూర్తుంది.
ఈ ఫ్యాక్టరీలో ఓ.ఇ.ఆర్ కూడా అధికంగా ఉండడంతో భవిష్యత్తులో ఇక్కడ నిర్ణయించే ధరను నిర్ణయించి దేశంలోని ఆయిల్ ఫామ్ రైతులకు చెల్లించడం జరుగుతుంది.
సిద్దిపేట జిల్లా పీఠభూమిలో ఎత్తైన స్థానంలో ఉంది రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కేంద్ర స్థానంలో ఉంది ఎక్కడి నుండైనా సులభంగా ఆయిల్ ఫామ్ గెలలను రవాణా చేయవచ్చు. రైతులకు మూడు రోజుల్లోనే పేమెంట్ చెల్లిస్తున్నాము. దేశంలో 13 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుతుంది దానిలో సుమారు పది లక్షల ఎకరాలు తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ లోనే ఉంది.మానవ జన్మ ఉన్నంతవరకు ఆయిల్ ని వాడుతూనే ఉంటారు. కాబట్టి పామాయిల్ రైతులకు డోకా లేదు భయపడకుండా ఆయిల్ ఫామ్ సాగు చేయాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 2 లక్షల 79 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట వస్తుంది. ఈ సంవత్సరంలో మరో లక్ష ఎకరాలు అదనంగా రావాలి రాష్ట్రంలో ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక లక్ష ఎకరాల పామాయిల్ సాగు జరగాలి. ఈ రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల భూమి ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలంగా ఉంది. 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరిగితే మనమే దేశంలో మొదటి స్థానంలో ఉంటాం. ఆంధ్రాలో 40 సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ మొక్కలనను నాటడం ప్రారంభించారు. ఇప్పుడు అక్కడ ఐదు, ఆరు లక్షల ఎకరాల్లో సాగు అవుతుంది.
రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లోనే 6 లక్షల ఎకరాల్లో సాగు చేసి దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణని నిలపాలి.
తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలవాలనేది మా ఆకాంక్ష.
ఉద్యానవన శాఖ రాష్ట్ర డైరెక్టర్ జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా అధికారులతో సమన్వయం చేస్తూ మండలాల వారీగా ఆయిల్ ఫామ్ తోటల పెంపకం టార్గెట్ పెట్టి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. అంతర పంటగా కోకో, జాజి లాంటి పంటలు వేసుకోవాలి.పామాయిల్ పంటలలో దిగుబడి తగ్గకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ దిగుబడి పెంచేలా రైతులకు సూచనలు సలహాలు అందించాలి.కేంద్ర ప్రభుత్వం టన్నుకు25 వేల రూపాయల ధర చెల్లించాలి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్ రావు, ఉద్యానవన శాఖ రాష్ట్ర డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్, అయిల్ ఫెడ్ ఎండి. శంకరయ్య, జిల్లా ఉద్యానవఅధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్, ఉద్యానవన వ్యవసాయ తదితర శాఖల అధికారులుపాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ సొసైటీ టాస్ పదవ తరగతి- ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద

**163 బిఎన్ ఎస్ఎస్-2023 సెక్షన్ అమలు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 22-09-2025 నుండి ప్రారంభంయగు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ టాస్, పదవ తరగతి-ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్ధిపేట్ జిల్లాలో వున్న 2, కేంద్రల వద్ద బిఎన్ ఎస్ఎస్ 163-2023 సెక్షన్ విదించనైనది. 22-09-2025 నుండి 28-09-2025 వరకు ఉదయం 700 నుండి సాయంత్రం 7:00 గంటల వరకు అమల్లో వున్నది. మరియు పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని మరియు పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగింది. పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ చేయలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.
విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ. పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.పరీక్ష కేంద్రాలు:గవర్నమెంట్ హై స్కూల్ పారుపల్లి సిద్దిపేట.
గవర్నమెంట్ హై స్కూల్ మెదక్ రోడ్ సిద్దిపేట

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# జిమ్‌లో ఎన్టీఆర్ హార్ట్ వర్కవుట్స్..



మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ ఇప్పుడు 'డ్రాగన్' సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇంకా టైటిల్ అధికారికంగా ప్రకటించని ఈ భారీ చిత్రానికి ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గ్లోబల్ స్టార్ డమ్ అందుకున్న తారక్.. 'సలార్'లతో బ్లాక్ బస్టర్లు సాధించిన నీల్ కలిసి బాక్సాఫీస్ ను షేక్ చేయబోతున్నారని భావిస్తున్నారు. మరోవైపు తారక్ సైతం సినిమా కోసం చాలా కష్టపడుతున్నారు. సినిమాలో ఎన్టీఆర్ కొత్త లుక్ ట్రై చేస్తున్నారు. గతంలో కంటే చాలా స్లిమ్ గా, లీన్ లుక్‌లో కనిపించనున్నారు. దీని కోసం ఆయన హార్డ్ వర్కౌట్స్ చేస్తున్నారు. తాజాగా తారక్ జిమ్‌లో చెమటలు కక్కిస్తున్న ఓ వీడియో బయటకు వచ్చింది. ఇందులో ఆయన షర్ట్ లేకుండా కండలు తిరిగిన సిక్స్ ప్యాక్ బాడీని ప్రదర్శిస్తూ, యాబ్స్ చూపిస్తున్నారు. క్యారక్టర్ కోసం ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ చూసి అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. డ్రాగన్ బీస్ట్ మోడ్ ఆన్ అయిందని, ఆయన బాడీ బాక్సాఫీస్ అని కామెంట్స్ చేస్తున్నారు.

హై ఇంటెన్స్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా 'ఎన్టీఆర్ నీల్' సినిమా రెడీ అవుతోంది. 1961 గోల్డెన్ ట్రయాంగిల్, కలకత్తా బ్యాక్ డ్రాప్ లో స్టోరీ సెట్ చేయబడిందనే టాక్ ఉంది. ప్రశాంత్ నీల్ గత చిత్రాల మాదిరిగానే గ్రే థీమ్ తో భారీ సెటప్ తో ఈ మూవీ తెరకెక్కుతోంది. తారక్ ఇంతకముందెన్నడూ చూడని పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. అందుకోసం నిరంతరం వ్యాయామాలు చేస్తూ, స్ట్రిక్ట్ డైట్ ఫాలో అవుతూ తనని తాను మార్చుకుంటున్నారు. తారక్ జిమ్ లో హెవీ వర్కవుట్స్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ మంగళవారం హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్‌కు వెళ్లారు. కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్‌తో మీట్ అయ్యారు. ఈ విషయాన్ని ఆమె ఎక్స్‌లో పంచుకున్నారు. "కాన్సులేట్‌కు తారక్‌ను ఆహ్వానించడం ఆనందంగా ఉంది! అమెరికాలో చిత్రీకరించబడనున్న అతని ఇటీవలి సినిమాలు, రాబోయే ప్రాజెక్టులు భారతదేశం యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడంతో పాటుగా ఇరు దేశాల మధ్య భాగస్వామ్య శక్తిని, ఉద్యోగాలను సృష్టించడానికి ఉపయోగపడతాయి" అని లారా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌తో కలిసి ఉన్న ఫోటోలను షేర్ చేశారు. దీనికి తారక్ స్పందిస్తూ ఆమెను కలవడం ఎంతో ఆనందని అన్నారు.

# ఇళయరాజా మజాకా..



సంగీత దర్శకుడు ఇళయరాజా తన పాటల కాపీరైట్‌ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా, అజిత్ కుమార్ హీరోగా నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలో తన పాటలను అనుమతి లేకుండా ఉపయోగించారని ఆరోపిస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో మద్రాస్ హైకోర్టు సినిమాలోని పాటలను తొలగించాలని ఆదేశించడంతో నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ నుంచి సినిమాను తొలగించారు. నిర్మాతలు మాత్రం అన్ని అనుమతులు తీసుకున్నామని చెబుతున్నారు. ఇళయరాజా... భారతీయ సినిమా చరిత్రలో ఒక లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్. గత ఐదున్నర దశాబ్దాలుగా ఆయన తన పాటలతో సంగీత ప్రియులను అలరిస్తున్నారు. ఆయన సంగీతానికి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులు ఉన్నారు. అయితే మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా.. తన పాటల కాపీరైట్‌ల విషయంలో మాత్రం చాలా కఠినంగా వ్యవహరిస్తుంటారు. తన అనుమతి లేకుండా చిన్న ట్యూన్ వాడినా కోర్టులో పిటిషన్ వేస్తుంటారు. తన పాటలను ఎవరూ వాడకూడదని, వాడితే కేసులు పెడతానని చాలా కాలంగా హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో తన స్నేహితులపై కేసులు వేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. తాజాగా ఆయన అజిత్ కుమార్ సినిమాకి షాక్ ఇచ్చారు. కోలీవుడ్ స్టార్ అజిత్ కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. టాలీవుడ్ ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవి శంకర్ తమ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మించారు. సమ్మర్ కానుకగా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర మంచి సక్సెస్ సాధించింది. అయితే అనుమతి లేకుండా తన పాటలను సినిమాలో ఉపయోగించారని ఆరోపిస్తూ ఇళయరాజా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇది కాపీరైట్ చట్టానికి విరుద్ధమని, వెంటనే ఆ సాంగ్స్ తొలగించాలని, పాటలు ఉపయోగించినందుకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఇళయరాజా పిటిషన్ పై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు.. ఆయన పాటలను 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలో ప్రదర్శించొద్దంటూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అజిత్ కుమార్ సినిమాని నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ నుంచి తొలగించారు. అయితే ఇండియాలో స్ట్రీమింగ్ నిలిపివేసినప్పటికీ, అమెరికాతో సహా పలు దేశాల్లో నెట్‌ఫ్లిక్స్ లో అందుబాటులో ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే 'గుడ్ బ్యాడ్ అగ్లీ' వివాదంపై చిత్ర నిర్మాత మైత్రీ రవి ఇటీవల స్పందించారు. తాము విడుదలకు ముందే అన్ని పర్మిషన్లు తీసుకున్నామని, నిబంధనలకు అనుగుణంగా సాంగ్స్ ఉపయోగించామమని తెలిపారు.

# మైల్ స్టోన్ క్లబ్‌లోకి మిరాయ్..

తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ మిరాయ్. ఈగల్ ఫేమ్ కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో రూపొందించారు. హీరోల మార్కెట్, డైరెక్టర్ ట్రాక్ రికార్డ్ వంటివి పట్టించుకోకుండా భారీ బడ్జెట్ తో నిర్మించారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ఆయన నమ్మకాన్ని నిజం చేస్తూ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. విడుదలైన ఐదు



రోజుల్లోనే మైల్ స్టోన్ క్లబ్‌లో చేరిపోయింది. మిరాయ్ మూవీ మొదటి రోజే ప్రపంచ వ్యాప్తంగా రూ.27.20 కోట్లు వసూలు చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. రెండో రోజు రూ. 28.40 కోట్లు, థర్డ్ డే రూ.25.60 కోట్లు కలెక్ట్ చేయగా.. నాల్గవ రోజు సోమవారం రూ. 10.25 కోట్లు వచ్చినట్లుగా తెలిపారు. ఐదో రోజు రూ.8 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, రూ.100 కోట్ల మైలురాయి క్లబ్ లో చేరినట్లుగా చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ మేరకు పోస్టర్ రిలీజ్ చేసింది. మిరాయ్ చిత్రం 5 రోజుల్లో వరల్డ్ వైడ్ గా రూ. 100.40 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. హనుమాన్ సినిమాతో తొలిసారిగా వంద కోట్ల క్లబ్ లో చేరిన తేజ సజ్జా.. ఇప్పుడు మరోసారి రేర్ ఫీట్ ని అందుకున్నాడు. మరోవైపు ఓవర్ సీస్ లోనూ తేజ అరుదైన ఘనత వహించాడు. మిరాయ్ ఈ చిత్రం నార్త్ అమెరికాలో మిలియన్ డాలర్లు కలెక్ట్ చేసింది. దీంతో బ్యాక్ టూ బ్యాక్ రెండు 2 మిలియన్ సినిమాలు ఉన్న హీరోల జాబితాలో తేజ సజ్జా చేరిపోయాడు. ఇదిలా ఉంటే మిరాయ్ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లు కొట్టిన తరుణంలో.. తేజ, మనోజ్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు కొత్త చర్చను తెర మీదకు తీసుకొచ్చాయి. తేజ సజ్జా తన ఫోటోతో ఉన్న పోస్టర్ ను పోస్ట్ చేస్తే.. మంచు మనోజ్ తన పిక్ తో కలెక్షన్ పోస్టర్ పంచుకున్నారు. క్రెడిట్ కోసం ఇలా ఇద్దరూ ఎవరికి వారు వేర్వేరుగా కలెక్షన్ పోస్టులు వేసుకుంటున్నారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# ప్రియదర్శి అప్డేట్ అదిరింది..!!

డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో వచ్చిన కామెడీ డ్రామా థ్రిల్లర్ 'సేవ్ ది టైగర్స్' మూడో సీజన్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రియదర్శి పులికొండ, అభినవ్ గోమఠం, కృష్ణ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సిరీస్ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. తాజాగా ప్రియదర్శి ఈ సీజన్ గురించి సోషల్ మీడియాలో ఇంట్రెస్టింగ్ అప్డేడ్ పంచుకున్నారు. ఈ సందర్భంగా ఓ ఫోటోని కూడా షేర్ చేశారు. ఇది సీజన్ 3లో అతని పాత్ర ఎలా ఉండబోతోందనేది హింట్ ఇస్తోంది.

తెలుగు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న కామెడీ డ్రామా థ్రిల్లర్ 'సేవ్ ది టైగర్స్'. మహి వి. రాఘవ్ క్రియేట్ చేసిన ఈ వెబ్ సిరీస్ లో ప్రియదర్శి పులికొండ, అభినవ్ గోమఠం, కృష్ణ చైతన్య, జోర్దార్ సుజాత, పావని గంగిరెడ్డి, దేవయాని శర్మ ప్రధాన పాత్రలు పోషించారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఓటీటీలో ఇప్పటికే స్ట్రీమింగ్ చేయబడిన రెండు సీజన్లకు అనూహ్య స్పందన లభించింది. దీంతో మూడో సీజన్ పై అందరిలో ఆసక్తి నెలకొంది.



తాజాగా 'సేవ్ ది టైగర్' సీజన్-3 సిరీస్ కు సంబంధించి కీలక అప్డేట్ వచ్చేసింది.

'సేవ్ ది టైగర్స్' సిరీస్ లో ప్రియదర్శి పోషించిన ఘంటా రవి పాత్ర ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. రాజకీయాల్లోకి రావాలనుకునే ఒక పాల వ్యాపారిగా, బాధ్యత గల ఇద్దరు పిల్లల తండ్రిగా ఆయన పాత్ర అందరికీ బాగా కనెక్ట్ అయింది. ఓవైపు నవ్విస్తూనే మరోవైపు భావోద్వేగానికి గురి చేసే పాత్ర అది. తెలంగాణ స్లాంగ్ లో అతను చెప్పే డైలాగ్స్ అలరించాయి. అందుకే సీజన్-3లో ఆ పాత్రను ఎలా తీసుకెళ్తారో అని అందరూ వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రియదర్శి ఈ సిరీస్ గురించి సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. 'సేవ్ ది టైగర్స్' సిరీస్ లో భాగంగా సీజన్-3 ఉంటుందని మేకర్స్ రెండో సీజన్ ఎండింగ్ లోనే క్లారిటీ ఇచ్చారు. అయితే ఎప్పుడు తీస్తారు? షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తారు? ఎప్పుడు స్ట్రీమింగ్ చేస్తారు? అనే విషయాలు వెల్లడించలేదు. అయితే ఇప్పటికే షూటింగ్ జరుగుతోందనే విషయాన్ని ప్రియదర్శి తెలిపారు. తన పాత్రకు సంబంధించిన ఓ ఫోటోని షేర్ చేసుకున్నారు. "మీరు ఆరాధించే వ్యక్తి ఘంటా రవి.. సేవ్ ది టైగర్స్ సీజన్ 3 త్వరలోనే రానుంది" అని పేర్కొన్నారు.

ప్రియదర్శి పోస్ట్ చేసిన ఫోటో చూస్తుంటే.. మూడో సీజన్ లో ఘంటా రవి ఎలక్షన్స్ లో గెలిచి ఎమ్మెల్యే అవుతాడని అర్థమవుతోంది. ప్రియదర్శి డ్రెస్సింగ్ స్టైల్, గన్ మ్యాన్, పీఏ.. ఈ సెటప్ అంతా చూస్తుంటే అదే అనిపిస్తోంది. రాబోయే సీజన్ లో అతని పాత్ర మరింత ఎంటర్టైనింగ్ ఉండే అవకాశం ఉంది. ప్రియదర్శితో పాటుగా ముక్కు అవినాష్, శ్రీకాంత్ అయ్యంగార్ లను కూడా మనం ఈ ఫొటోలో చూడొచ్చు.

'సేవ్ ది టైగర్స్' ఫస్ట్ సీజన్ 2023 ఏప్రిల్ చివర్లో వస్తే.. సీజన్-2 మాత్రం 2024లో వచ్చింది. రెండూ కలిపి మొత్తం 13 ఎపిసోడ్స్ గా స్ట్రీమింగ్ చేశారు. మరి మూడో సీజన్ ను ఈ ఏడాది చివర్లో తీసుకొస్తారా? లేదా వచ్చే ఏడాది ప్రారంభంలో స్ట్రీమింగ్ చేస్తారా? అనేది చూడాలి. సెకండ్ సీజన్ లో ఉన్న సీరత్ కపూర్ తో పాటుగా మిగతా ప్రధాన తారాగణం అంతా థర్డ్ సీజన్ లోనూ కొనసాగనున్నారు. గంగవ్వ, హర్ష వర్ధన్, సత్య కృష్ణన్, బలగం వేణు, కిరీటి తదితరులు ఈ సిరీస్ లో ఇతర కీలక పాత్రలు పోషించారు.

# 'కోర్ట్' కాంబో రిపీట్..



హీరో నాని సమర్పణలో వచ్చిన 'కోర్ట్' చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించింది. ప్రియదర్శి హీరోగా నటించిన ఈ సినిమాలో యువ జంట హర్ష్ రోషన్, శ్రీదేవి అపల్ల అందరినీ ఆకట్టుకున్నారు. అయితే ఇప్పుడు ఈ ఇద్దరూ జోడీగా అలరించడానికి రెడీ అయ్యారు. ఈసారి రచయిత కోన వెంకట్ ఈ క్యూట్ కాంబోని తెరపైకి తీసుకొస్తున్నారు. కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై రోషన్, శ్రీదేవి హీరో హీరోయిన్లుగా 'బ్యాండ్ మేళం' అనే చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తెలంగాణ బ్యాక్ డ్రాప్ లో ప్రేమ, భావోద్వేగాలు, సంగీతం కలబోసిన ఈ రూరల్ లవ్ స్టోరీకి సతీష్ జవ్వాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. విజయ్ బుల్గానిన్ సంగీతం సమకూరుస్తున్నారు. తాజాగా టైటిల్ గ్లింప్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియో మీరూ చూసేయండి.

# ఒక్కో టికెట్ పై రూ.1000 పెంచుకోడానికి అనుమతి..



పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఓజీ అనౌన్స్ మెంట్ రోజు నుంచే ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఒక విధంగా ఈ ఏడాదిలో భారీ బజ్ తో రాబోతున్న సినిమా ఇదేనని చెప్పాలి. పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం.. దసరా కానుకగా మరో వారం రోజుల్లో థియేటర్లలోకి రాబోతోంది. సినిమా చుట్టూ నెలకొన్న హైప్ ను దృష్టిలో పెట్టుకొని మేకర్స్ భారీగా టికెట్ రేట్లు పెట్టడానికి రెడీ అయ్యారు. తాజాగా ఏపీలో టికెట్ ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.

ఓజీ సినిమా టికెట్ రేట్లు భారీగా పెరగనున్నాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలిపి రూ.125.. మల్టీప్లెక్స్ లలో రూ.150 పెంచుకోడానికి ప్రభుత్వం నుంచి పర్మిషన్ వచ్చింది. సెప్టెంబర్ 25వ తేదీ నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకూ.. పది రోజుల పాటు పెంచిన ధరలు అందుబాటులో ఉంటాయి. ఈ మేరకు జీవో జారీ చేసింది. ఇక రిలీజ్ రోజు అర్ధరాత్రి ఒంటి గంటకు ప్రదర్శించే బెనిఫిట్ షోలకు ఒక్కో టికెట్ పై ఏకంగా రూ.1000 పెంచుకోడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఆ రోజు 5 షోలకు మించి ప్రదర్శించకూడదని తెలిపింది. ఏపీ ప్రభుత్వం రిలీజ్ చేసిన జీవోతో, రాష్ట్రంలో సినిమాకి టికెట్ రేట్లు భారీగా పెరగనున్నాయి. ఇటీవల కాలంలో ఏ సినిమాకి కూడా ఈ స్థాయిలో రేట్స్ హైక్ ఇవ్వలేదు. 'పుష్ప 2' మూవీకి అత్యధికంగా రూ.800 హైక్ ఇచ్చారు. 'హరి హర వీరమల్లు' మూవీ ప్రీమియర్ షోలకు ఒక్కో టికెట్ పై రూ.600 పెంచితేనే సాధారణ ప్రేక్షకుల నుంచి నిరసనలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు ఓజీ బెనిఫిట్ షోలకు ఏకంగా రూ. 1000 పెంచుకోడానికి అనుమతి ఇచ్చారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్నారు కాబట్టి, ఆయన సినిమాకి టికెట్ రేట్లు రావడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. కాకపోతే దీని వల్ల ఆడియన్స్ జేబులకు చిల్లులు పడే అవకాశం ఉంది. బెనిఫిట్ షోలకు ఎక్కువ శాతం అభిమానులే వస్తుంటారు. కనుక వెయ్యి రూపాయల హైక్ ఇచ్చినా.. కోసం థియేటర్లకు పోటెత్తుతారనే అంచనాలు ఉన్నాయి. తెలంగాణలో కూడా టికెట్ ధరలు పెంచుకోవడానికి నిర్మాతలు దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హరి హర వీరమల్లు' మూవీకి తెలంగాణలో రేట్లు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఓజీకి కూడా హైక్స్ ఇస్తారని భావిస్తున్నారు. ఒకవేళ టికెట్ రేట్లు పెంపుకు రెండు రాష్ట్రాల్లో అనుమతి వస్తే మాత్రం.. బాక్సాఫీస్ దగ్గర భారీ ఓపెనింగ్స్ గ్యారంటీ.

# నరేంద్ర మోదీ బయోపిక్.. 'మా వందే' ప్రీ లుక్ పోస్టర్..




భారత ప్రధాని నరేంద్ర మోదీ జీవితం ఆధారంగా 'మా వందే' అనే సినిమా రాబోతోంది. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశంతో, మోదీ జీవితంలోని సంఘటనలను తెరపై చూపించనున్నారు. భారతీయ భాషలతో పాటుగా ఇంగ్లీష్ లోనూ రూపొందిస్తున్నారు. మోదీ బర్త్ డే స్పెషల్ గా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించి, టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు. గతంలో మోదీ జీవితం ఆధారంగా తీసిన బయోపిక్ నిరాశపరిచింది. మరి ఈసారి బిగ్ స్క్రీన్ పై మోదీ బయోపిక్ ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.

ఇండియన్ సినిమాలో బయోపిక్ సినిమాలకు ఎల్లప్పుడూ ఆదరణ ఉంటుంది. నిజ జీవితంలో ఎందరికో ఆదర్శంగా నిలిచే వ్యక్తుల జీవితాలను తెర మీద చూడటానికి ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తుంటారు. ఇప్పటికే అనేకమంది సినీ రాజకీయ ప్రముఖులు, క్రీడాకారుల జీవిత కథలతో సినిమాలు వచ్చాయి. భావోద్వేగాలు, కమర్షియల్ ఎలిమెంట్స్ కలబోసి సరిగ్గా రూపొందించిన చిత్రాలు విజయం సాధించగా.. డాక్యుమెంటరీ తరహాలో తీసిన బయోపిక్స్ మాత్రం నిరాశ పరిచయాయి. అయితే ప్రధాని నరేంద్ర మోదీ లైఫ్ స్టోరీని బిగ్ స్క్రీన్ మీదకు తీసుకొస్తున్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతోంది. మోదీ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. టైటిల్ అనౌన్స్ మెంట్ తో పాటుగా ప్రీలుక్ పోస్టర్ ను కూడా ఆవిష్కరించారు. మోదీ బయోపిక్ కి 'మా వందే' అనే టైటిల్ ను ఫిక్స్ చేశారు. దీనికి 'ది ఆంథెమ్ ఆఫ్ ఎ మదర్' అనే ట్యాగ్ లైన్ పెట్టారు. "ఎన్నో పోరాటాల కన్నా, తల్లి సంకల్ప బలం గొప్పది" అంటూ టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు. భారత ప్రధానిగా మోదీ బాధ్యతలు స్వీకరిస్తున్నట్లుగా డిజైన్ చేసిన ఈ పోస్టర్ బ్యాగ్రౌండ్ లో పార్లమెంట్ ని కూడా మనం గమనించవచ్చు. 'మా వందే' సినిమాలో స్టార్ కాస్టింగ్, టాప్ టెక్నిషియన్స్ భాగం అవుతున్నారు. 'మార్కో'తో బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టిన మలయాళ నటుడు స్టార్ హీరో ఉన్ని ముకుందన్ ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో నటిస్తున్నారు. 'సలార్' మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రుర్ సంగీతం సమకూరుస్తున్నారు. కె.కె. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్ గా, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్ గా వర్క్ చేస్తున్నారు. కింగ్ సోలొమన్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. క్రాంతి కుమార్.సీహెచ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై వీర్ రెడ్డి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ, ప్రధాని మోదీ జీవితంలోని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా 'మా వందే' సినిమాని తెరకెక్కిస్తున్నరర్లు చిత్ర బృందం తెలిపింది. మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని సంఘటనలు, విశేషాలను ఎంతో సహజంగా ఈ సినిమాలో చూపించబోతున్నామని చెప్పారు. నరేంద్ర మోదీ ప్రపం నాయకుడిగా ఎదగడం వెనక ఆయన తల్లి హీరాబెన్ ఇచ్చిన ప్రేరణ, తల్లితో మోదీకి గల అను బంధం, భావోద్వేగాలను 'మా వందే' చిత్రంలో ఆవిష్కరించ నున్నట్లు మేకర్స్ చెబుతు న్నారు. మచ్చలేని నాయకుడిగా దేశ సేవకే జీవితాన్ని అంకితం చేస్తున్న ప్రధాని మోదీ జీవిత విశేషాలను, సినిమాటిక్ యూనివర్స్ లో ప్రేక్షకులంద రికీ నచ్చేలా ఆవిష్కరించబోతున్నామని నిర్మాత అన్నారు. నిజానికి 2019లోనే 'పీఎం నరేంద్ర మోదీ' పేరుతో ఓ బయోపిక్ వచ్చింది.

# రెచ్చిపోయిన మచ్చ రవి



తేజ సజ్జా,మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేసిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించారు. గత శుక్రవారం థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. 4 రోజుల్లోనే 91 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి ంది. మేకర్స్ ఈ సక్సెస్ ను ప్రేక్షకులతో కలిసి సెలబ్రేట్ చేసుకోడానికి.. మంగళవారం సాయంత్రం విజయవాడలో గ్రాండ్ గా ఈవెంట్ నిర్వహించింది. దీనికి హీరో హీరోయిన్లు, దర్శక నిర్మాతలు హాజరయ్యారు. దీనికి గెస్టుగా హాజరైన రచయిత బీవీఎస్ రవి ఈ సందర్భంగా చిత్ర బృందాన్ని ఆకాశానికి ఎత్తేశారు. బీవీఎస్ రవి మాట్లాడుతూ.. "విజయవాడ అంటే కొండపైన దుర్గమ్మ.. కొండ కింద కృష్ణమ్మ. నేను బెజవాడలో పుట్టి పెరిగినవాడిని. ఇక్కడ తిరిగి, ఇక్కడ థియేటర్లలో ఎన్నో సినిమాలు చూశా. దీనమ్మ.. ఇక్కడ మిరపకాయ బజ్జీలు తిని తిరిగి తిరిగి.. సినీ ఇండస్ట్రీకి వెళ్ళా. రాముడు చేసిన మిరాకిల్.. శ్రీరామచంద్రుడు చేసిన మిరాకిల్. ఈ సినిమాలో హీరో గురించి, మనోజ్, శ్రియ, రితిక గురించి మాత్రమే కాదు.. మ్యూజిక్ డైరెక్టర్ గౌరహరి గురించి చెప్పాలి. అతను చేసిన ఒక్కొక్క పాట వెంట్రుకలు నిక్కపడుచుకునేలా ఉంది. థియేటర్లో భక్తి పారవస్యంతో ప్రజలు పరుగులెత్తుతున్నారు. హనుమాన్ తో ఆంజనేయ స్వామిని తీసుకొచ్చాడు.. "డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని చూడడానికి చిన్న పిల్లాడిలా, చిన్న కుర్రాడిలా ఉంటాడు. ఇతనొక వండర్ ఫుల్ కిడ్. ఇతనికి తెలియంది లేదు.. కానీ తెలిసినట్టు ఒక్కసారి కూడా కనిపించడు. అదే ఇతనిలోని శక్తి. ఇతనే కెమెరామన్, ఇతనే రైటర్, ఇతనే డైరెక్టర్, ఇతనే ఈ కథకి ఈ సినిమాకి సృష్టికర్త. విఎఫ్ఎక్స్ మొత్తం హైదరాబాద్ లోని ఆఫీస్ లో చేశారంటే.. అది కార్తీకే పనితనం, నిర్మాత విశ్వ ప్రసాద్ ధైర్యం, విశ్వ విజన్. పట్టుకుంటే దీనమ్మ కొట్టాలి.. కొట్టి తీరాలి అని ప్రూవ్ చేశారు. ఆయనకి హ్యాట్సాఫ్" "శ్రియా శరణ్ ఇండస్ట్రీకి వచ్చినప్పుడే నేనూ వచ్చా. నాకు పెళ్లి అయి పిల్లలు పుట్టారు.

# ఓటీటీలోకి 'సుందరకాండ'



నారా రోహిత్ హీరోగా నటించిన రొమాంటిక్ కామెడీ మూవీ 'సుందరకాండ'. ఇందులో శ్రీదేవి విజయ్ కుమార్, వృతి వాఘని హీరోయిన్లుగా నటించారు. వెంకటేష్ నిమ్మలపూడి అనే డెబ్యూ డైరెక్టర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. లాస్ట్ ఇయర్ సెప్టెంబర్ లోనే రిలీజ్ కావలసిన ఈ సినిమా.. ఎట్టకేలకు ఆగస్టు 27న థియేటర్లలో విడుదలైంది. ఆడియన్స్ నుంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ, బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయింది. తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ లాక్ అయింది.

'సుందరకాండ' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ కొనుగోలు చేసింది. సెప్టెంబర్ 23వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అఫిషియల్ గా అనౌన్స్ చేశారు. "ఏ రెండు ప్రేమకథలు ఒకేలా ఉండవు" అంటూ సోషల్ మీడియాలో పోస్టర్ షేర్ చేశారు. తెలుగుతో పాటుగా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ మూవీ స్ట్రీమింగ్ అందుబాటులోకి రానుంది. ఇటీవల కాలంలో ఎంత పెద్ద సినిమా అయినా నెల తిరక్కుండానే ఓటీటీలోకి వచ్చేస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,